ANDHRA JYOTI, VIJAYAWADA Regd; No. HVJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం ★★★ Telephones: 74212, 74343

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 15
సంచిక 186

విజయవాడ, జనవరి 7, 1975 మంగళవారం

6 పేజీలు
25 పైసలు

ఫ్లాష్ కాపీ ఎలక్ట్రిక్ కాపీయింగు సెంటర్
(మ్యూజియం రోడ్ — కాళేశ్వరరావు రోడ్ కార్నర్)
విజయవాడ-2 — ఫోను : 73665 పి. పి.
ఈ దిగువ సూచించిన ఏ పత్రములకైన ఫ్లాష్ కాపీలు (ట్రూ కాపీలు) 3 నిముషములలో తీసి ఇవ్వబడును.
(1) దస్తావేజులు (2) ప్రాంసరీ నోట్లు (3) డిగ్రీలు (4) మార్కు జాబితాలు (5) ప్లానులు (6) బ్లూ ప్రింట్లు అచ్చు, పైపు తదితర లిఖిత పత్రములు అరరాపుపైజుకు లోబడి కోరిన సైజులలో కాపీలు తీసి ఇవ్వబడును.

శ్రీరామాంజనేయ యుద్ధం
పూర్తి సినిమా స్కోప్ విడి కాపీ వెల రు. 3-00. రు. 4-25 యమ్ ఓ. ద్వారా పంపిన వారికి రిజిష్టరుపోస్టులో పంపబడును. వి. పి. పద్ధతి లేదు.
ప్రతులకు : నవోదయ పబ్లిషర్స్
విజయవాడ-2, గుంటూరు-2.

దాళ్వా సాగుచేసే ప్రాంతాలలో డ్రైనేజి పనుల నిలిపివేత

కృష్ణా, గోదావరిడెల్టా డ్రైనేజి బోర్డు నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 6— రెండవ పంట సాగుచేసే ప్రాంతాలలో డ్రయినేజి పనులు నిలిపివేయాలని నేడిక్కడ సమావేశమైన కృష్ణా, గోదావరి డ్రయినేజిబోర్డు నిర్ణయించింది.

సమావేశానికి అధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు, అందరు రైతుల దరఖాస్తులు పరిశీలించి రెండవ పంటకు నాధ్యమైనంతవరకు నీటిని విడుదల చేయవలసిందిగా జిల్లాకలెక్టర్లను ఆదేశించారు.

వసూలు పనుల నిమిత్తం ప్రస్తుతం వున్న డ్రయినేజి, రెవిన్యూ సిబ్బందిని కొనసాగించాలని బోర్డు నిర్ణయించింది తమ్మిలేరు రిజర్వాయర్, చిన్నగొల్లపాలెం పనులలో నిమగ్నులై వున్న అందరు ఎస్.జి.ఓ.లకు, కార్మికులకు ఇ.టి అర్జెంటు అలవెన్సు వంటి రాయితీలు ఇవ్వాలని బోర్డు నిర్ణయించింది.

గుంటూరు జిల్లాలో నెల్లిమడ డ్రయినేజి, నక్కవాగు డ్రయిన్ మరమ్మతు పనులు వెంటనే చేపట్టాలని బోర్డు నిర్ణయించింది. డ్రయినేజి సెస్సును దెల్లా ప్రాంతం వారు, క. ప్రయోజనం పొందుకున్న ఇతరులకు కూడా వర్తింపజేయాలని పరతంద్రాల ఫారికపై సమావేశం తీర్మానించింది.

బోర్డు నిర్ణయాలను మీడియం ఇరిగేషన్ మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు పత్రికల వారికి విడుదలచేశారు.



నాగార్జునసాగరంలో నేటినుంచి ప్రారంభం కానున్న కాంగ్రెసు శిబిరం వేదిక నేపథ్య దృశ్యం

లోకం తీరు

"రైతులకు ప్రభుత్వం వారు ఇళ్లదగ్గరే ఎరువులు ఇచ్చే ఏర్పాటుచేస్తున్నారట!"

"అలా అని ఇళ్లకువచ్చి ఇవి పట్టుకుపోతారేమో?"

టూరిస్ట్ గెస్ట్‌హౌస్‌లకు కేంద్రం ఆర్థిక సాయం

మంత్రి శ్రీ దేవానందరావు ఆశాభావం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 6— వరంగల్లు మంత్రాలయంలోని టూరిస్ట్ గెస్ట్‌హౌస్ నిర్మాణం పూర్తి చేయడానికి కేంద్రం తగినన్ని నిధులు మంజూరు చేయగలదన్న విశ్వాసాన్ని రాష్ట్ర టూరిజం మంత్రి డాక్టరు దేవానందరావు నేడిక్కడ వ్యక్తం చేశారు.

కాశ్మీర్, హర్యానా, పంజాబ్‌లలో పర్యటన అనంతరం విన్న ఇక్కడకు తిరిగి వచ్చిన డాక్టరు రావు పత్రికలవారితో మాట్లాడుతూ, రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి పథకాల గురించి తాను ఢిల్లీలో కేంద్రమంత్రితో చర్చలు జరిపినట్టు తెలిపారు.

నాగార్జునసాగర్ వద్ద కృష్ణానదిలో రెండు స్టీమర్లు, 15 లక్షలు ఇవ్వగలదన్న ఆశాభావాన్ని కూడ ఆయన వ్యక్తంచేశారు.

విశాఖపట్నం, భీమునిపట్నం మధ్య కోస్తా తీరాన రోడ్ పై నాలుగుచోట్ల టూరిస్ట్ కాటేజిల నిర్మాణానికి నిధులు త్వరగా మంజూరుచేయాలని ఆయన కేంద్రాన్ని కోరారు.

శ్రీ రావు హర్యానాలో పర్యటన సందర్భంగా పాటియాలాలోని త్రిదళ శిక్షణా సంస్థను సందర్శించారు.

గోల్కొండ కోటలో ధ్వని, సంగీతం పథకం కేంద్రప్రభుత్వ పరిశీలనలో వుందని ఆయన అన్నారు.

గుజరాత్ ఎన్నికలలో కాంగ్రెసుపై పోటీకి ఉమ్మడి వ్యూహం

కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలతో ఏర్పరచాలన్న జనసంఘం ప్రయత్నాలు పూర్తిగా విఫలం

అహ్మదాబాద్, జనవరి 6— గుజరాత్ శాసనసభకు ఎన్నికలు మార్చిలో జరుగనున్నవి అన్ని ప్రధాన రాజకీయపక్షాలు తలపొడుస్తున్నాయి కాని కొన్ని పార్టీలు మాత్రమే లేదు ఎన్నికల వ్యూహాన్ని రూపొందించుకున్నాయి.

రద్దయిన అసెంబ్లీలో పూర్తి మెజారిటీ వున్న కాంగ్రెసు పార్టీలో ఇప్పటికీ ఇంకా వీలికలు అలాగే వున్నాయి. యునైటెడ్ ఫ్రంట్ ఏర్పరచాలన్న ప్రతిపక్షాల ప్రయత్నం కూడా సజావుగా సాగిందం లేదు.

కాంగ్రెసును సమైక్యంగా ఎదుర్కొనడానికి కమ్యూనిస్టేతర పక్షాలు ఒక త్రాటిపైకి తేవడానికి జనసంఘం చేస్తున్న ప్రయత్నాలు, సంస్థా కాంగ్రెసు, భారతీయ లోక్‌దళ్ గ్రాండ్ అలయెన్స్ ప్రతిపాదనను తిరస్కరించడంతో పూర్తిగా విఫలం అయ్యాయి.

ఎన్నికలలో తమ పార్టికి మంచి ఫలితాలు ఒనగూడగలవన్న విశ్వాసంతో సంస్థా కాంగ్రెసు వున్నదని ఇటీవల లోక్ సభకు జరిగిన ఉప ఎన్నికలో ఈ మారి మణిబెన్‌పటేల్ విజయం దక్కడం సంస్థా కాంగ్రెసు ఈ ఆశాభావంలో వుంది.

రాష్ట్రంలో ఇంకా బట్టిగా పునాదులు ఏర్పడని భారతీయ లోక్‌దళ్, జనసంఘం పొత్తులను తిరస్కరించింది. "ఒక పార్టీ, ఒక చిహ్నం" ప్రాతిపదికగా ఎన్నికలలో పోటీ చేసే ప్రతిపాదన మినహా మరి దేనిని తమ పార్టీ ఆమోదించదని లోక్‌దళ్ ప్రకటించింది.

ఇతర ప్రతిపక్షాలకు విజయం తథ్యం కాబట్టి పోటీ చేయబోదని శ్రీ చిమన్‌భాయ్ పటేల్ ప్రకటించాడు.

తన నిర్ణయాన్ని తిరిగి మరొకసారి పరిశీలించుకోనవలసిందని జనసంఘం నాయకుడు శ్రీ గజేంద్రగడ్కర్ సంస్థా కాంగ్రెసుకు ఒక లేఖ వ్రాశారు.

శ్రీ రతుభాయ్ అదానీ, శ్రీ జినభాయ్ దోర్జీలు నాయకులుగా రెండు పక్షాలుగా చీలిపోయిన ప్రదేశ్ కాంగ్రెసు, అడ్‌హాక్ కమిటీని పునర్వ్యవస్థీకరించాలని కోరుతున్నది. సి. పి. ఐ. లో ఎటువంటి ఎన్నికల పొత్తు నయినా అది వ్యతిరేకిస్తున్నది.

కాంగ్రెసు అభ్యర్థుల విజయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 6— అనంతపురం జిల్లా రాయదుర్గం, కర్నూలు జిల్లా కోయిలకుంట్ల నియోజకవర్గాలనుంచి రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఉపఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచినట్టు నేటిరాత్రి ఇక్కడ తెలియవచ్చింది.

రాయదుర్గం నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ వి. వెంకటనారాయణ, ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ కాపలి రంగన్నపై జరిగిన ముఖాముఖి పోటీలో 15 వేల ఓట్ల మెజారిటీతో గెలిచినట్టు తెలియవచ్చింది.

కోయిలకుంట్ల నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎం. బి. దుర్గారెడ్డి తన సమీప అభ్యర్థి శ్రీ బి. రామస్వామిరెడ్డి (ఇండిపెండెంట్)పై సుమారు 15 వేల ఓట్ల మెజారిటీతో గెలిచినట్టు తెలియవచ్చింది.

నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎం. వి. సుబ్బారెడ్డి తన సమీప అభ్యర్థి శ్రీ బి. రామస్వామిరెడ్డి (ఇండిపెండెంట్)పై సుమారు 15 వేల ఓట్ల మెజారిటీతో గెలిచినట్టు తెలియవచ్చింది.

రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి మృతివల్ల ఖాళీ ఏర్పడిన దోర్నకల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ రావు నిరోయం సురేందర్ డి ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం పాఠకులకు విదితమే. శ్రీ సురేంద్రరెడ్డి స్వర్గీయ శ్రీ రామచంద్రారెడ్డి దాదపరిది

ముఖ్యమంత్రి వ్యాఖ్య

రాష్ట్ర ప్రభుత్వం విధానాలను ప్రజలు బలపరుస్తున్నారని ప్రభుత్వంపట్ల ప్రజలకు నమ్మకం విశ్వాసంకలదని ఈ మూడు ఉప ఎన్నికల ఫలితాలవల్ల స్పష్టమైనదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు వ్యాఖ్యానించారు.

మార్చి మాసాంతం వరకు రిబేటు పొడిగింపు

చేనేతశాఖమంత్రి శ్రీ కె.వి. కేశవులు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి—6 రాష్ట్రంలోని ప్రాథమిక చేనేత సహకార సంఘాలవద్ద నిల్వవుండిపోయిన చేనేత వస్త్రాల నిల్వలలో 60 శాతానికి గతంలో జనవరి 15 వరకు యిచ్చిన ఏదిశాతం రిబేటును, మార్చి మాసాంతం వరకు పొడిగించారు.

చేనేత, జౌళి వ్యవహారాల మంత్రి శ్రీ కె. వి. కేశవులు నేడు ఈ విషయం పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

బ్యాంకులనుంచి తీసుకునే కోటి రూపాయల ఋణానికి హామీ వుండడమే కాక, హేండ్‌లూమ్ వీవర్స్ అపెక్స్ సొసైటీలకు కూడా రిబేటు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని. ఇందువల్ల ఈ సంఘాలు ప్రాథమిక సంఘాలనుంచి వస్త్రాలు కొనుగోలుకు వీలు ఏర్పడుతుందని శ్రీ కేశవులు చెప్పారు.

ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యల వలనింగా, మార్చి మాసాంతానికి రెండున్నర కోట్ల రూపాయల విలువగల వస్త్రం (నిల్వ వుండిపోయిన వస్త్రాల నిల్వలలో సగం) అమ్మకం అవుతుంది. రాష్ట్రంలో ప్రాథమిక సంఘాల వద్ద నిల్వ వుండిపోయిన వస్త్రం రెండుకోట్ల మేరకువుండగా అపెక్స్ సంఘాలవద్ద రెండున్నర కోట్ల విలువగల వస్త్రం నిల్వ వుండిపోయింది.

రాష్ట్రంలోని ఐదు లక్షలమంది చేనేత కార్మికులకు నెలలో పది రోజులుకూడా పని వుండని స్థితిలో, దేశంలోని వివిధ మిల్లుల నుంచి 2500 బేళ్ళ "ప్రామాణిక వస్త్రం" రాష్ట్రానికి సరఫరా చేయడం జరిగిందని శ్రీ కేశవులు అన్నారు, మిల్లులు సరఫరా చేసే వస్త్రాల నాణ్యత నాసిగా వుంటున్నదని, వినియోగదారులు వాటివల్ల సంతృప్తిగా లేరని ఆయన అన్నారు.

ఈ కారణంగా, రాష్ట్రానికి చేసే సరఫరాలలో 20 శాతాన్ని వస్త్రం రూపంలో కాక, నూలు రూపంలో యివ్వవలసిందిగా దీనిని చేనేతవారికి యివ్వడం ఇందువల్ల నిలుపుకుంటుందని శ్రీ కేశవులు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.

చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి దక్షిణాది రాష్ట్రాల చేనేత శాఖా మంత్రుల సమావేశం ఈ నెలాఖరులో ఇక్కడ జరుగుతున్నదని మంత్రి తెలిపారు. సమావేశంలో కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ టి. ఎ. పాయి, వాణిజ్య శాఖ మంత్రి శ్రీ డి. పి. రాయ్ సాధ్యాయ పాల్గొంటారని ఆయన తెలియజేశారు.

బహ్రెయిన్ విదేశాంగ మంత్రి ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, జనవరి 6 — ఆరు రోజుల అధికార పర్యటనకు బహ్రెయిన్ విదేశాంగ మంత్రి షేక్ మహమ్మద్ బిన్ ముబారక్ అల్ ఖలీఫా నేటి ఉదయం ఇక్కడకు వచ్చారు. విదేశాంగ మంత్రి శ్రీ చవాన్, ఆరబ్ దేశాల రాయబారులు విమానాశ్రయంలో ఆయనకు స్వాగతం చెప్పారు.

అల్ ఖలీఫా నేటి మధ్యాహ్నం శ్రీ చవాన్‌తో చర్చలు ప్రారంభిస్తారు. రెండు దేశాలమధ్య ఆర్థిక సహకారాన్ని విస్తృతపరచి పటిష్టంచేసే అంశం వారు పరిశీలిస్తారు.

బహ్రెయిన్‌నుంచి ఇండియాకు వచ్చిన తొలి ప్రతినిధివర్గం ఇదే.

ఈజిప్టులో కమ్యూనిస్టు నరసా సభ్యుల అరెస్టు

కయిరో, జనవరి 6— విధ్వంసక చర్యలే లక్ష్యమైన కమ్యూనిస్టు సంస్థను ఈజిప్టు పోలీసులు కనుగొని, ఆ సంస్థ సభ్యులను అరెస్టుచేసినట్లు వచ్చిన అనధికార వార్తాసంస్థ మొన్న ప్రకటించింది.

అర్బన్ కోపరేటివ్ బ్యాంకులపై ఆంక్షలు

రిజర్వు బ్యాంకి అధికారి వెల్లడి

పూనా, జనవరి 6— అర్బన్ కోపరేటివ్ బ్యాంకులు ఎవిచేస్తున్న తీరువల్ల రిజర్వు బ్యాంకి చికాకు పడుతున్నదని, అవి చేసే ధన సంబంధమైన లావాదేవీలపై ఆంక్షలు విధించడానికి ఆలోచిస్తున్నదని రిజర్వు బ్యాంకి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తెలిపారు.

జనతా సహకార బ్యాంకి రజతోత్సవాలకు అధ్యక్షత వహిస్తూ, ఈ బ్యాంకులు సహకార సంస్థలవలె చక్కగా పనిచేసే బట్టగా ఆంక్షలు విధింపగలమని వివరించారు.

అర్బన్ కోపరేటివ్ బ్యాంకులకు సంబంధించిన కొత్త విధింపనలను రూపొందించే టప్పుడు దాచుకొన్న డిపాజిట్లకు రక్షణ, సహకారోద్యమం లక్ష్యాలను గౌరవించడం, ఉన్నతికి దోహదం చేయడం ఆశయాలుగా వుంటాయని శ్రీ దాసే తెలియజేశారు.

ఉద్యోగుల కరవు భత్యం సమస్యపై కేంద్రం నిర్ణయం

రెండు, మూడు రోజులలో ప్రకటించగలరట

న్యూఢిల్లీ, జనవరి 6— కేంద్ర ప్రభుత్వోద్యోగులకు ఇవ్వవలసిన కరవుభత్యం ఇకాయింపై ప్రభుత్వం తన నిర్ణయాన్ని వచ్చే రెండు, మూడు రోజులలో ప్రకటించగలదని అనుకుంటున్నారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్. ఎం. బెనర్జీ పోటీకి పట్టిన కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమావేశంలో ప్రసంగిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంతో తాను చెన్నపట్నంలో చర్చలు జరిపానని, కరవు భత్యం ఇకాయింపు విషయమై రెండు, మూడు రోజులలో తన నిర్ణయాన్ని ప్రకటించనున్నట్టు ఆయన చెప్పారని పేర్కొన్నారు.

అయితే ప్రభుత్వ నిర్ణయం ఎలావుండేది తనకు తెలియదని అన్నారు. కరవు భత్యం నగదురూపంలో మినహా ఆమోదించ జాలమని శ్రీ బెనర్జీ చెప్పారు.

అయిదు దఫాల కరవుభత్యాన్ని వెంటనే చెల్లించాలని, వేతన స్థాపన చట్టాన్ని ఉపసంహరించాలని, కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులందరికీ బోనస్ చెల్లించాలని, మూడవ పే కమిషన్ సిఫారసులు మేరకు వేతన వ్యవస్థను సవరించాలని ఆయన కోరారు.

బీహార్ శాసనమండలిలో తీవ్ర గందరగోళం: ఆకస్మికంగా వాయిదా

పాట్నా, జనవరి 6— నేడు జరగవలసిన చైర్మన్ ఎన్నిక ఆకస్మాత్తుగా వాయిదా పడడంతో, బీహార్ శాసనమండలి ముప్పొద్దూ ఎరగనంత అల్లరి, గందరగోళం మధ్య వాయిదాపడింది.

చైర్మన్ ఎన్నికను గవర్నరు నిన్న రాత్రి విరవడికంగా వాయిదా వేశారు.

ఎన్నికను వాయిదా వేస్తూ, సీనియర్ సభ్యుడు శ్రీ మహేంద్ర ప్రసాద్‌ను తాత్కాలిక అధ్యక్షుడుగా నియమించారన్న గవర్నర్ ఉత్తర్వును శాసనమండలి కార్యదర్శి చదవడం ప్రారంభించగానే, గందరగోళం చెలరేగింది. సంస్థా కాంగ్రెసు సభ్యుడు శ్రీ పి. ఎస్. శర్మతో సహా పలువురు సభ్యులు కార్యదర్శికి అడ్డు తగులుతూ, అధ్యక్ష స్థానం ఖాళీగా వున్నందున కార్యక్రమం జరగడానికి వీలులేదని అభ్యంతరాలు తెలిపారు.

శాసనమండలి నిబంధనావళిని చేతితో పూపుతూ, శ్రీ శర్మ ఆగ్రహంతో కార్యదర్శివైపు దూసుకువెళ్ళగా, కార్యదర్శి పత్రం విడిచి వెళ్ళిపోయారు.

ఆకస్మిక ఎన్నికలకు రాజ్యాంగం సవరణ

శ్రీ స్వామినాథన్ పునరుద్ఘాటన

కలకత్తా, జనవరి 6— నియోజకవర్గాల పునర్విభజన పూర్తికాకముందు లోకసభకు ఎన్నికలు జరపాలంటే రాజ్యాంగాన్ని సవరించవలసి వుంటుందన్న అభిప్రాయాన్ని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ శ్రీ టి. స్వామినాథన్ వెలిబుచ్చారు.

సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ సమర్ గుహ లేఖకు సమాధానమిస్తూ నియోజకవర్గాల పునర్విభజన పూర్తికాకుండా ఎన్నికలు జరపాలంటే రాజ్యాంగం 82 వ అర్టికల్‌ను సవరించవలసి వుంటుందన్న అభిప్రాయాన్ని ఆయన పునరుద్ఘాటించారు.

సమస్తిపూర్ దుర్ఘటనలో మొత్తం 9 మంది అరెస్టు

సమస్తిపూర్, జనవరి 6— శ్రీ మిశ్రాకు బాంబు గాయాలు తగిలిన ప్రదేశాన్ని బీహార్ పోలీసు డైరెక్టర్ జనరల్ శ్రీ ఎ. కె. ఘోష్ నేడు పరిశీలించారు.

దుండగులను పట్టుకొనేదానికి సి.బి.ఐ. సి.ఐ.డి. అధికారులు, పోలీసు పదార్థాల నిపుణులు దర్యాప్తు ప్రారంభించారు.

ఈ సందర్భంలో ఇప్పటి వరకు అయిదుగురు రైల్వే అధికారులతో సహా తొమ్మిది మందిని అరెస్టు చేశారు.

ప్రభుత్వంతో గ్రామాధికారుల సంప్రతింపులు విఫలం

నేటినుంచి సమ్మె ప్రారంభిస్తున్నట్టు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 6—ప్రభుత్వంతో నేడిక్కడ గ్రామాధికారుల సంఘం నాయకులు జరిపిన చర్చలు ఫలం అయినందువల్ల, రాష్ట్రంలోని గ్రామాధికారులు రేపటి నుంచి తమ సమ్మె ప్రారంభిస్తారు.

సంయుక్త కార్యాచరణ సంఘం కన్వీనర్ శ్రీ డి. సత్యనారాయణ ఈ విషయాన్ని ప్రకటిస్తూ రేపటినుంచి సమ్మె ప్రారంభించడానికి, రికార్డులు అప్పగించడానికి తాము గైకొన్న నిర్ణయం అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు

ముఖ్యమంత్రితో తాను జరిపిన చర్చల సందర్భంలో గ్రామాధికారుల సమస్యలను సాధ్యమైనంత త్వరలో పరిష్కరించడం జరుగగలదని హామీ ఇచ్చారని అయితే ఇది సందిగ్ధంతో కూడిన అస్పష్టమైన వాగ్దానం కావడంవల్ల తమకు ఆమోదయోగ్యం కాలేదని శ్రీ సత్యనారాయణ పేర్కొన్నాడు

పరిస్థితిని సమీక్షించడానికి ఆంధ్రప్రాంతీయల్ విలేజ్ ఆఫీసర్ల సంఘం జనవరి 11న విజయవాడలో సమావేశం కాగలదని ఆయన ప్రకటించారు.

మునసబులు పాల్గొనడంలేదని అర్గన్జైజరు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చీరాల, జనవరి 6—ఏడవ రోజున జరపవలసిన నిర్ణయించిన ప్రత్యక్ష చర్యలో ఆంధ్ర రాష్ట్ర గ్రామ మునసబుల సంఘానికి ఎలాంటి సంబంధం లేదని అధ్యక్షుడు అర్గన్జైజరు శ్రీ అన్నం ఆదినారాయణ తెలియజేశారు.

శ్రీ ఆదినారాయణ ఇంకా ఇలా వ్యాఖ్యానించారు: గ్రామాధికారుల సంఘం పేరులో వ్యవహరిస్తున్న గ్రామ కరణాలు ప్రత్యక్ష చర్యకు జరపబూనడం అనుచితం. శిస్తు వసూళ్ళు, ధాన్యం లెవీ వసూళ్ళు మొదలైన అతిముఖ్యమైన కార్యక్రమాలను నిర్వహించవలసిన ఈ సమయంలో ఈ చర్య ఏ విధంగాను సమర్థనీయంకాదు. ఈ చర్యగ్రామ మునసబుల సంఘం వ్యతిరేకిస్తున్నది.

రాష్ట్రంలోని గ్రామ మునసబులు, నౌకర్లు యథావిధిగా తమ పనులు నిర్వహించవలసిందిగా, తద్వారా ప్రభుత్వం అమలు జరిపే అభివృద్ధి కార్యక్రమాలకు దోహదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము."

నేటి నుంచి రాయలసీమ గ్రామోద్యోగుల రాజీనామా

శాసన సభ్యుని వెల్లడి

నంద్యాల, జనవరి 6—గ్రామోద్యోగుల కోర్కెలను పరిష్కరించాలని, వారి కోర్కెలు న్యాయమైనవని శాసన సభ్యుడు శ్రీ బోజా వెంకటరెడ్డి ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

రాయలసీమలో గ్రామోద్యోగులు ఏకవర్తి నుంచి రాజీనామాలు ఇస్తున్నారని ఆయన తెలియజేశారు.

"మిశ్రా మృతితో ఆందోళనకారులు సంతోషించడంలేదు"

శ్రీ జయప్రకాశ్ వ్యాఖ్య

ఇందోర్, జనవరి 6—బీహార్ ఆందోళనలో పాల్గొంటున్నవారు రెచ్చిపోకుండా శ్రీ మిశ్రా మరణంతో సంతోషపడడం లేదని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అన్నారు.

ఇక్కడ ప్రెస్‌క్లబ్ ఆహ్వాన సభలో మాట్లాడుతూ "మిశ్రా మాకు ఎన్నడూ శత్రువు కాదు" అని. బీహార్ ప్రజలు ఆయనపట్ల వికారుకపడలేదని వివరించారు.

"ఆయన అంటే రైల్వే ఉద్యోగులకు కొంత బాధ పుండవచ్చును అయితే, హత్య చేయడం వారి ప్రవృత్తికాదు" అని కూడ శ్రీ జయప్రకాశ్ పేర్కొన్నారు.

లావోస్ అధికార బృందం ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, జనవరి 6— ఆర్థిక, వ్యవసాయ శాఖల మంత్రి సోత్ పెట్-రాసీ నాయకత్వాన అయిదుగురు సభ్యులగల లావోస్ సోషలిస్ట్ ప్రతినిధివర్గం నేటి ఉదయం ఇక్కడకు వచ్చింది. ఈ ప్రతినిధివర్గం దేశంలో నాలుగు రోజులపాటు పర్యటిస్తుంది.

ఈ నాలుగు రోజులలోను, విదేశాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్, వాణిజ్య మంత్రి శ్రీ డి. పి. చటోపాధ్యాయ, ఇంధన శాఖ మంత్రి శ్రీ కె. సి. పంత్‌తో ప్రతినిధి వర్గం చర్చలు జరుపుతుంది.

రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతులనుకూడా మర్యాదపూర్వకంగా కలుసుకుంటారు

శాంతిమండలంగా హిందూ మహాసముద్రం: ఇండియాతోకలసి కృషిచేయడానికి యునైటెడ్ ఆరబ్ ఎమిరేట్స్ అంగీకారం

న్యూఢిల్లీ, జనవరి 6— హిందూ మహాసముద్రాన్ని విదేశీ సైనిక స్థావరాలు, అగ్రరాజ్యాల బల ప్రదర్శనకు, ఉద్రిక్తతలకు అతీతంగా శాంతిమండలంగా మార్చే కృషిలో ఇండియా సన్నిహిత సంబంధాలు కలిగి వుండడానికి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అంగీకరించింది.

శాంతి మండలంగా హిందూ మహాసముద్రాన్ని కొనసాగించాలన్న బహుళ రాజ్య సమితి తీర్మానాలను అమలు జరిపే కృషిని ఖండదుర్గరించవలసిందిగా ఈ ప్రాంతాలకు చెందిన అన్ని దేశాలకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఇండియాలు విజ్ఞప్తి చేశాయి.

హిందూ మహా సముద్ర ప్రాంతానికి చెందిన మరి రెండు దేశాలు— బ్రిటిష్ హియిన్, మారిషస్— నాయకులు హిందూ మహాసముద్రం సమస్యతో సహా వివిధ సమస్యలపై చర్చలకుగాను ప్రస్తుతం ఇండియాలో వున్న సమయంలోనే యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తన అంగీకారాన్ని తెలియజేసింది.

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి జరిపిన రెండు దఫాల చర్చలలో, హిందూ మహాసముద్ర ప్రాంతంలోని అన్నిదేశాలు శాంతిమండలం ప్రతిపాదనను సమర్థించవలసిన అవశ్యకతను నొక్కి చెప్పారు.

శాంతియుత ప్రయోజనాలకు, ఆర్థికాభివృద్ధికి అణుశక్తి వినియోగించవలసిన్న ఇండియా అభిప్రాయంతో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ జయీద్ అంగీకరించారు.

అణ్వాయుధాల పూర్తి నిషేధంతో సహా ప్రపంచ నిరాయుధీకరణ జరగాలని ఇరువురు నాయకులు విశ్వసిస్తున్నారు. ప్రస్తుతం [illegible] వున్న అల్పాత్మ నిర్వహణ [illegible] చేయాలని వారు కోరారు.

వర్తమాన దేశాలతో ఆర్థిక, సాంకేతిక సహకారం కొనసాగించాలన్న ఆకాంక్షను రెండు దేశాల నాయకులు వ్యక్తంచేశారు. ప్రపంచ శాంతికి ముప్పుగా తయారైన పశ్చిమాసియా సమస్యను సత్వరం పరిష్కరించాలని వారు విజ్ఞప్తిచేశారు.

ఉభయ పక్షాలు అంగీకరించిన వివిధ ప్రతిపాదనల అమలుకు జాయింట్ కమిషన్ ఏర్పాటు, సాంస్కృతిక ఒప్పందం గురించి సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు గాని, ఇండియాకు తగినంత మొత్తంలో క్రూడాయిల్ సరఫరా చేయడం జరుగుతుందన్న యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ విదేశాంగ మంత్రి ప్రకటన విషయం ప్రస్తావించలేదు

తమ దేశం సందర్శించవలసిందిగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు అందజేసిన ఆహ్వానాన్ని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, ప్రధాన మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్, ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి అంగీకరించారు.

పి.జగదీశ్వరరావు M.A.L.L.B.,
ప్రిన్సిపాల్ ఓమెంబరు,
ఆంధ్రాయూనివర్సిటీ క్రికెట్,
చీరాలకాలేజీ, చీరాల

శ్రీ లక్ష్మీ ప్రొడక్షన్స్ వారికి
నేను సినిమాలు చాలా అరుదుగా చూస్తుంటాను. వాటిలో మీ సంస్థ నిర్మించే చిత్రాలు ముఖ్యమైనవి. కారణం—మీరు తీసే ప్రతి చిత్రమూ ఏదో ఒక నూతనత్వం కలిగి ఉంటుంది. ఉదాహరణకు మీరు నిర్మించిన "రౌడీరాణి", "పాపం పసివాడు" చిత్రాలు

ఇపుడు-సంఘంలో అతి ముఖ్యమయిన పోస్టుమేన్, పంతులమ్మ పాత్రల ఆధారంగా నిర్మితమై, ఈనెల 11న విడుదల చేస్తున్న "దేవుడు చేసినపెళ్ళి" చిత్రంకూడా నాలాంటి అభిమానులు ఆశించే కొత్తదనం కలిగి వుండి, తప్పక విజయం సాధించాలని కోరుతున్నాను

మీ చిత్రం యొక్క దర్శక, నిర్మాతలకూ, నటీనటులకూ, సాంకేతిక వర్గానికీ నా శుభాకాంక్షలు.

శుభాకాంక్షలతో మీ చిత్ర విజయాన్ని కాంక్షిస్తూ—

మీ
పి.జగదీశ్వరరావు
(చీరాల)

1975 జనవరి 7 మంగళవారం	1975 జనవరి 8 బుధవారం
శ్రీ ఆనంద నామ సంవత్సర మార్గశిర బ॥ దశమి: మ॥ 1-52 స్వాతి: ఉ॥ 9-02 వర్జ్యం: సా॥ 2-34 నుంచి 4-09 వరకు	శ్రీ ఆనంద నామ సంవత్సర మార్గశిర బ॥ ఏకాదశి: మ॥ 1-02 విశాఖ: ఉ॥ 8-44 వర్జ్యం: మ॥ 12-46 నుంచి 2-22 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

సినిమా, నాటకరంగాలు

జ్ఞిటీవల కొంతకాలంగా రాష్ట్రంలో సినిమా, నాటక రంగాలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం దృఢ సంకల్పంతో వున్నట్టు, ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి తరచుగా ప్రకటిస్తున్నారు. ఇందుకు దోహదకరమైన కొన్ని నిర్ణయాలను కూడా ప్రభుత్వం చేసింది.

ఈ నిర్ణయాలలో ముఖ్యమైనది రాష్ట్రంలో నిర్మించే చలన చిత్రాలకు ప్రభుత్వపు సబ్సిడీని 50 వేల నుంచి లక్ష రూపాయలకు పెంచడం. ప్రస్తుతం తెలుగు సినిమా నిర్మాణం దాదాపుగా మద్రాసులోనే కేంద్రీకృతమైవున్నది. దానిలో గణనీయమైన భాగాన్ని ఆంధ్రప్రదేశ్‌కు తరలించడానికి తోడ్పడగలదనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ నిర్ణయం చేసింది.

ఇది సముచిత నిర్ణయమే. కాని, ఈ ఒక్క చర్యతోనే దశాబ్దాలుగా మద్రాసులో పాతుకుపోయివున్న తెలుగు సినిమా పరిశ్రమ స్వరాష్ట్రానికి తరలిరాగలదని ఆశించలేము. ఇందుకు తగు ఇతర సదుపాయాలను కూడా కల్పించాలి. ముఖ్యంగా అన్ని హంగులు, సాధనసామగ్రి కలిగిన పెక్కు స్టూడియోలను రాష్ట్ర రాజధానిలోనో, మరొకచోటనో నిర్మించాలి. ఇప్పుడు ఇట్టి సదుపాయాలు లేగినంతగా లేకపోవడం వల్లనే సబ్సిడీ ఆశ చూపినా తెలుగు సినిమా నిర్మాతలు స్వరాష్ట్రానికి తరలి రాలేకపోతున్నారు.

ఈ కొరతను తీర్చడానికి మరి మూడు నాలుగు స్టూడియోలు 1976 అంతానికి రాష్ట్రంలో ప్రారంభం కాగలవని ఆర్థిక మంత్రి శ్రీ రంగారెడ్డి వెల్లడించారు. నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల శిక్షణకు హైదరాబాదులో త్వరలో ఒక ప్రయివేట్ సంస్థ నెలకొనబోవడం కూడా ముదావహం.

పోతే, ప్రభుత్వం చేసిన మరొక ముఖ్య నిర్ణయం—వినోదం పన్నులో ఇంతవరకు నూటికి రెండుపంతులను మాత్రమే సినిమా పరిశ్రమ ప్రోత్సాహానికి ఖర్చు చేస్తున్నారు. ఇప్పుడు దీన్ని ఏడుశాతానికి పెంచి, ఆ ధనాన్ని సినిమా, నాటకరంగాల అభివృద్ధికి ఖర్చుచేయనున్నట్టు శ్రీ రంగారెడ్డి వెల్లడించారు. ఇది కూడా ముదావహమైన నిర్ణయమే.

తెలుగు సినిమాల నిర్మాణం ఆంధ్రప్రదేశ్‌లో చురుకుగా ప్రారంభమయ్యేవరకు వాటిని "సబ్సిడైజ్" చేయడం అవసరం కావచ్చు. కాని, ఆ తర్వాత వ్యాపార చిత్రాలు వాటి కాళ్ళమీద అవి నిలబడగలగాలి. కాని, దీర్ఘకాలిక దృష్టితో చూస్తే ప్రభుత్వపు సబ్సిడీ, ప్రోత్సాహం అవసరమైనట్టివి ప్రయోగాత్మక, కళాత్మక చిత్రాలు. వీటిని "ఆర్ట్ ఫిలిమ్స్", "ప్యారలల్ సినిమా" మొదలైన పేర్లతో వ్యవహరిస్తున్నారు. ఇట్టి చిత్రాలు దాదాపుగా తక్కిన భారతీయ భాషలన్నిటిలోను వస్తున్నాయి. ఒక్క తెలుగులో మాత్రం మచ్చుకైనా ప్రయోగాత్మక చిత్రాలు రావడం లేదు. చలనచిత్ర నిర్మాణమే అధిక వ్యయభరితమైన కళ కనుక, నిజమైన ప్రయోగాత్మక, కళాత్మక చిత్రాలు ఫార్ములా చిత్రాలతో పోటీకి నిలబడలేవు కనుక, అట్టి వాటి నిర్మాణానికి ఎవరూ సాహసించ లేకపోతున్నారు. ఫిల్మ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఒకటి లేకపోలేదు గాని, అది జాతీయ ప్రాతిపదికపై పనిచేస్తున్న సంస్థ. అది కన్నడం, మళయాళం, మరాఠీ, బెంగాలీ మొదలైన భాషలలో ప్రోత్సాహకులను ప్రోత్సహిస్తున్నది తప్ప, దాని సహాయం తెలుగువారికి ఎందువల్లనో లభించడంలేదు. అందువల్ల, తెలుగులో ప్రయోగాత్మక చిత్ర నిర్మాణాన్ని ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేయగలిగింది ఎంతైనా వున్నది. న్యాయంగా ప్రభుత్వ ప్రోత్సాహం లభించవలసింది ఇట్టివాటికేగాని ఫార్ములా చిత్రాలకు కాదు. కాని, చలనచిత్ర కళను రాష్ట్ర ప్రభుత్వం ఈ దృష్టినుంచి చూడకపోవడం దురదృష్టం.

పోతే, నాటక రంగోద్ధరణకు ప్రభుత్వ సహాయం లభిస్తుందని కూడా మొన్న హైదరాబాదులో ఒక సభలో శ్రీ రంగారెడ్డి ప్రకటించారు. ప్రతి జిల్లా కేంద్రంలో "రవీంద్ర భారతి"ని పోలిన థియేటర్ ఏర్పడేటట్టు చేయడం ప్రభుత్వ ధ్యేయమని ఆయన చెప్పారు. ఇట్టి ప్రకటనలు ఇదివరకెన్నోసార్లు తెలుగువారు విన్నారు. కాని, జరిగిన పని మాత్రం శూన్యం. హైదరాబాదు వెలుపల ఏ ఒక్క పెద్ద పట్టణంలోను సరైన నాటక మందిరం ఇంతవరకు నెలకొనలేదు.. ప్రభుత్వం తలచుకుంటే ఒకటి రెండేళ్ళలో కనీసం నాలుగైదు పెద్ద పట్టణాలలోనైనా అన్ని సదుపాయాలు కలిగిన ఆధునిక నాటక శాలలను నిర్మించి, నిర్వహించడం అసాధ్యం కాదు. సినిమా, నాటక కళల పట్ల ఉత్సాహం చూపుతున్న శ్రీ రంగారెడ్డి తాము ఆర్థిక శాఖామంత్రిగా వుండగానే ఈ సత్కార్యాన్ని నెరవేర్చారన్న కీర్తి పొందగలరని ఆశించవచ్చునా ?

ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణం దృష్ట్యా కాకినాడ రేవు అభివృద్ధి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు శ్రీ సి. వి. సీతారామస్వామి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాదు, జనవరి 6— కాకినాడవద్ద నిర్మించ తలపెట్టిన ఎరువుల కర్మాగారం అవసరాలకు అనుగుణంగా, కాకినాడ రేవును అభివృద్ధి చేయవలసిందిగా కోరుతూ వారి శ్రామిక, వాణిజ్యమండలి మాజీ అధ్యక్షుడు పారిశ్రామికాభివృద్ధి సంఘం అధ్యక్షుడు అయిన శ్రీ సి.వి.సీతారామస్వామి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖలు వ్రాశారు.

ఎరువుల కర్మాగారానికి అవసరమైన యంత్రాలు, ముడిసరుకులను తెచ్చే నౌకలు ప్రవేశానికి అనువుగా కాకినాడ రేవును అభివృద్ధి చేయవలసివుంటే, విశాఖ రేవునుంచి వీటిని రైళ్ళద్వారా రవాణా చేయడంవల్ల కర్మాగారం నిర్మాణ వ్యయం, ఉత్పత్తి వ్యయం కూడా పెరిగిపోగలవని ఆయన పేర్కొన్నారు.

ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ పి. ఎన్. హక్సర్‌కు, కేంద్ర నౌకా, రవాణామంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీకి, రాష్ట్ర పర్యాటక, రేవుల, కార్మికశాఖామంత్రి శ్రీ డి. మునిస్వామికి శ్రీ సీతారామస్వామి లేఖలు వ్రాశారు.

సాగర్‌కు అదనపు నిధులు

కృషి చేయగలనని బ్రహ్మానందరెడ్డి హామీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నందిగామ, జనవరి 6— కేంద్ర హోం మంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి నేటి ఉదయం ఇక్కడికి వచ్చినప్పుడు ఏర్పాటుచేసిన స్వాగత సభలో కాసన పట్టుదల శ్రీ పసలం నాగేశ్వరరావు మాట్లాడుతూ శ్రీ బ్రహ్మానందరెడ్డికి తక్కువస్థాయి నాయకులు మాట్లాడేటట్టు ప్రసంగాలుచేసే అలవాటు లేదన్నారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి అదనంగా పడికోట్ల రూపాయలు పంజూరు చేయాలని, ప్రతి మిర్చి, వర్జీనియా పొగాకు పంటలకు గిట్టుబాటు ధరలవుండే ఏర్పాటు చూడాలని ఆయన అన్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి తనకు జరిగిన పన్నాలనికి కృతజ్ఞత తెల్పుతూ దేశంలో సాంఘిక, ఆర్థికపు మార్పులు రావాలని, అందుకు ప్రభుత్వంతో ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం పొరపాట్లు చేయవచ్చునని, సామాన్య ప్రజలు ఇబ్బందులకు లోనవుతూ వున్న విషయం నిజమేనని అయితే, వాటిని ప్రజాస్వామ్య పద్ధతిలో పరిష్కరించుకోవాలని తీయన ఉద్బోధించారు.

రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో సహకరించాలని, ఉన్మాదాలవల్ల ప్రయోజనం లేదని, ఆంధ్ర ప్రదేశ్‌కు కానన్నుడు ద్రోహం చేయరేదని, చేయబోనని, అందుకే ఆంధ్ర ప్రదేశ్ భవిష్యత్తుకు తన పదవి అడ్డుగా వుండరాదని భావించి తాను లోగడ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడం జరిగిందని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

తాను అందరివలె ఎగిరిపడే నాయకుడిని కానని, ఒకవేళ పడవలసివస్తే ఎగరనని ఆయన అన్నారు.

నాగార్జునసాగర్‌కు అదనంగా నిధులు సమకూర్చడానికి ప్రయత్నం చేస్తానని, కష్టపడి పనిచేసే రైతాంగం ఆంధ్రప్రదేశ్‌లో వున్నారని, వారు పండించేపంటలకు గిట్టుబాటు ధరలు రావాలని, అందుకు తాను ఒప్పుకుండా కృషిచేయగలనని శ్రీ బ్రహ్మానందరెడ్డి హామీ ఇచ్చారు.

జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు, మాజీ కాసన సభ్యుడు శ్రీ అనుమమిల్లి సూర్యనారాయణరావు, జిలా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ రేపాల బుచ్చి రామ శేషయ్యశెట్టి, కాసన సభ్యులు శ్రీ జైపాల్ రెడ్డి మంత్రివెంట వచ్చారు.

రాష్ట్ర స్వాతంత్ర్య సమరయోధుల సభలు

విజయవాడ, జనవరి 6— ఆంధ్ర ప్రదేశ్ స్వాతంత్ర్యసమరయోధుల ద్వితీయ మహాసభ జనవరి 7 8 తేదీలలో పాలకొల్లులో జరుగుతుంది.

జనవరి 7వ తేదీ ఉదయం 11 గంటలకు ఆచార్య యస్.జి రంగా జాతీయ పతాకావిష్కరణ ఓపెన్ థియేటరు వద్ద చేస్తారు. అనంతరం ప్రతినిధుల సమావేశం జరుగుతుంది. స్వామీ బ్రహ్మానందజీ సభను ప్రారంభిస్తారు. ఆ సభకు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి అధ్యక్షత వహిస్తారు.

8వ తేదీ ఉదయం ప్రతినిధుల సమావేశం జరుగుతుంది మధ్యాహ్నం 2.30గంటలకు ఊరేగింపు అనంతరం మృతివీరుల జ్ఞాపక స్తూపావిష్కరణ జరుగుతుంది. తదుపరి శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తికి సన్మానం జరుగుతుంది.

నాయంత్రం 8-30 గంటలకు జరిగే సభకు కేంద్రమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు. సమావేశాలకు ఏలూరు నాయకులు స్వాతంత్ర్య యోధులు హాజరై ప్రసంగిస్తారు.



క్రికెట్ క్రీడాకారులకు ఆటలో గాయాలు తప్పడం లేదు కనుక ప్రత్యేకంగా వాళ్ళ కోసం ఒక ఆస్పత్రి నిర్మించాలని తలపెట్టాము.

భారత స్వాతంత్ర్యయోధుల సమస్యలు

[పాలకొల్లులో నేడు ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర్య సమర వీరుల మహాసభలు ప్రారంభ మౌతున్న సందర్భంగా ఈవ్యాసాన్ని ప్రచురిస్తున్నాము — ఎడిటర్].

స్వాతంత్ర్య పోరాటం జరుగుతున్న కాలంలో స్వాతంత్ర్య సమర యోధుల పాత్ర, ఉనికి, సంఘంలో వారి స్థానంపట్ల, స్వాతంత్ర్య సమరానంతరం దేశపు ప్రజాప్రతినిధులుగా అధికారం, హోదాలు, పెత్తనం, పలుకుబడి సంపాదించుకోగలిగిన అదృష్టవంతులు అన్ని విధాలా సంతోషంగా వున్నారు. కొద్ది మందికి మాత్రమే ఈ అదృష్టం కలిగింది.

తాము హోదాలలో వుండి తోటి సమర యోధులను గురించి ఆలోచన చేసినవారు కేంద్రంలో గోవింద వల్లభపంత్, ఉమ్మడి మద్రాసు రాష్ట్ర ప్రభుత్వంలో పుడిన మరి కళా వెంకట్రావుగారు. హృదయపూర్వకమైన ఆందోళన, ఆవేదన వీరిలో కలిగింది. అనాడు జాతీయ సమరాంగణంలో సర్వస్వం కోల్పోయి, చితికిపోయిన సంసారభారం, వయస్సులో వంగిపోయిన వారి జీవితాలను గురించి ఆలోచనలు చేశారు.

స్వర్గీయ గోవిందవల్లభపంత్ అంతమాన్ ఖైదీలకు నెలకు 200 రూపాయలు పెన్షన్లు ఏర్పాటుచేశారు. బాలామంచికి వ్యక్తిగత ఆర్థిక సహాయం మంజూరుచేశారు.

కీ॥శే॥ పులు శ్రీ కళా వెంకట్రావు సమర యోధులకు భూములు మంజూరుచేసే పథకం తయారుచేసి అందించారు.

వారు గతించాక సమరయోధులను గురించిన శ్రద్ధ ప్రభుత్వాలలో సన్నగిలింది.

1965 తదనంతరం శ్రీ పి. తిమ్మారెడ్డి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులుగా, రెవిన్యూ శాఖామాత్యులుగా ఈ సమస్యను తరగతోడారు. సమరయోధుల ఆర్తనాదాలు తిరిగి ప్రభుత్వానికి వినిపించారు. జిల్లా రాష్ట్ర స్థాయిలో సమరయోధుల సంఘానికి రూపు కల్పన చేశారు. 1974 లో ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుల సభలు బాపట్లలో జరుపుకొన్నాం.

మన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి, రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి రాయవారాలు నడిపాము. సమరయోధులకు పెన్షను ఏర్పాటు తయారుచేసి సహాయం చేయాలని రాష్ట్ర సంఘం తరపున, అవిరళ కృషి జరిగింది. శ్రీ గిరి మా అభ్యర్థనలు బలపడుతూ కేంద్ర ప్రభుత్వానికి గట్టి పలు హామీ ఇచ్చారు.

ఈ సమయంలో స్వతంత్ర పార్టీ మెంటు పట్టుదల శ్రీ పిఎన్‌లాల్ సక్సేనా సమర యోధుల పెన్షను స్కీము పంజూరు చేయాలని అనధికార బిల్లు ప్రవేశపెట్టారు. కేంద్ర ప్రభుత్వం ఈ సందర్భంలో తామే ఈబిల్లును ప్రవేశపెట్టగలమని శ్రీసక్సేనాను తన బిలును ఉపసంహరించుకోమని ముందుకు వచ్చింది. చిత్తశుద్ధితో తమ వాగ్దానాన్ని అమలు జరిపింది. ఈ సమయంలో స్వాతంత్ర్య రజతోత్సవాలు సమీపించాయి. రజతోత్సవం నాటి నుంచి పెన్షనులు గ్రాంటు చేశారు. రజతోత్సవాలకు దేశం నలుమూలలనుంచి స్వాతంత్ర్య వీరులను ఢిల్లీ ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. తామ్రపత్రాలను బహూకరించారు.

ఇందుకు శ్రీమతి ఇందిరాగాంధిని, కేంద్ర ప్రభుత్వాన్ని సమరయోధులు కొనియాడారు.

ఈ కేంద్రప్రభుత్వ పిరిదిలోకి రాని, అరు మాసాలలో పు జైలుశిక్ష పొందిన దేశ భక్తులకు ఇతరరాష్ట్రాలలో వలెనే రాష్ట్రంలో కూడా స్టేట్ పెన్షను స్కీము ప్రవేశపెట్టవలసిందిగా రాష్ట్ర సంఘంవారు ఇప్పటి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావును అభ్యర్థించారు వారి అభ్యర్థన పై బోర్డర్ రాష్ట్రాలలో అమలు జరుపుతున్న స్కీముల వివరాలు సేకరించి, ప్రభుత్వానికి అందించారు. ముఖ్యమంత్రి సానుభూతితో పరిశీలించగలమని చెప్పారు.

స్టేట్ పెన్షన్ స్కీము ముసాయిదా తయారైనదని, పాలకొల్లు మహాసభలో ముఖ్యమంత్రి ప్రకటించగలరని మిత్రుల ద్వారా సమాచారం అందింది. అందరంటె మహాసభలకు అనందదాయకమైన వార్త వేచి వుండబోదని నా విశ్వాసం.

పరిస్థితుల ప్రభావంవల్ల నిప్పుగుప్పి వున్న సమరయోధుల హృదయాలలోని, దేశభక్తి, విప్లవకణాలు నేడు తిరిగి చిగురించగలవనడంలో సందేహం లేదు. దేశంలోని నేటి పరిస్థితులు—అంతగొందితనం, కల్తీ వ్యాపారం, బ్లాకు మార్కెటు పిచ్చి వాలు, హింస, అరాజక తర్కలు, వీటిని తిరిగి కార్యోన్ముఖులను చేయాలనడంలో సందిహం లేదు. తాము తెచ్చిన స్వాతంత్ర్యం సాధారణ ప్రజల ఇక్కట్లను బాపే ఆర్థిక, సాంఘిక, వైజ్ఞానిక స్వాతంత్ర్యాల రూపంలో అందించవలసిన బాధ్యత కూడా వీరికి కలదు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషితో సహకరించి, సమన్వయంచేసే కార్యక్రమాలు రూపొందించాలి. అవసరమైనప్పుడు ప్రజలను సంఘటితపరచి, ప్రభుత్వం సదకను కూడా పటిష్టంగా వుండాలి. ఇందుకు అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలి.

1971-72 పార్లమెంటు, శాసనసభలకు జరిగిన ఎన్నికలకు ముందు శ్రీ తిమ్మారెడ్డి నాయకత్వాన కేంద్ర, రాష్ట్ర పెద్దల దగ్గరికి రాయబారం వెళ్ళాము. సమరయోధుల సంఘానికి ఎన్నికలకు అభ్యర్థులను ఎన్నికచేసుకోనట్టయితే మా సంఘ ప్రతినిధులను తీసుకోమని కోరాం.

కాని, ఆ గౌరవం కల్పించలేదు. గత సంవత్సరం జరిగిన ఉత్తరప్రదేశ్ శాసన సభ ఎన్నికలలో సుమారు 70 మంది అభ్యర్థులను సమరయోధుల సంఘం నుంచి కాంగ్రెసువారు ఎన్నికచేశారు. అందుకు శ్రీ బహుగుణను అభినందించాలి. అట్టి విధానాలు మన రాష్ట్రంలో అమలుజరిపితే బాగుంటుంది

స్వాతంత్ర్య సమరాంగణంలో తమ రుధిరస్రవంతులను చిందించి, అసువులు బాసిన సమరవీరుల జ్ఞాపకార్థం పాలకొల్లు యడ్లబజారు చౌక్‌లో మహాసభల తరపున ఒక స్తూపాన్ని నిర్మించారు. ఆ స్తూపంపై జిల్లాలో తుపాకి కాల్పులబలగురై చనిపోయిన మృతవీరులపేర్లు చెక్కబడుతాయి. పోడూరులో స్వాతంత్ర్య సమరవీరుల జ్ఞాపకార్థం మరొక స్తూపాన్ని అవార్యరంగా ఏడవ తేదీ రాత్రి ఆవిష్కరణచేయనున్నట్టు నేతాజీ అంతరంగిక వైద్యుడుగా పని చేసి, ఆంధ్రదేశానికి ప్రత్యేక గౌరవాన్ని చేకూర్చిన కీ॥శే॥ కర్నల్ డి. యస్. రాజు "స్మారక పంటిక" ఆవిష్కరింపబడుతుంది.

శ్రీ

వి.ఎల్.సుందరరావు

(ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర్య సమరవీరుల సంఘం)

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ జాయెద్ బిన్ సుల్తాన్, ప్రధాని ఇందిరా గాంధిల నాయకత్వాన ఉభయ దేశాల ప్రతినిధి వర్గాలు న్యూఢిల్లీలో చర్చలు జరిపినప్పటి ఫొటో

సంగ్రహ వార్తలు

మరాట్వాడా యూనివర్శిటీలో అక్రమాలు

వైస్ ఛాన్సలర్ కుమారుని మార్కులలో మార్పు

ఔరంగాబాద్, జనవరి 6— మెడికల్ కాలేజీలోగాని, ఇంజనీరింగ్ కాలేజీలో గాని అడ్మిషన్లు సంపాదించే లక్ష్యంతో వైస్ ఛాన్సలర్ కుమారుని మార్కులు, ఎగ్జామినేషన్స్ కంట్రోలర్ కుమారుని మార్కులు అక్రమంగా రెట్టింపు చేసినట్లు మరాట్వాడా యూనివర్శిటీ పని చేస్తున్న తీరులో అక్రమాలపై దర్యాప్తు జరపగా వెల్లడైంది.

మహారాష్ట్ర గవర్నర్ అలియావర్ జంగ్ దర్యాప్తుకు వైస్ఛాన్సలర్ హోదాలో ఉత్తర్వు చేశారు.

బొంబాయినుంచి వెలువడే మహారాష్ట్ర టైమ్స్ "అవకతవకలు, ఆశ్రిత పక్షపాతం" అన్న శీర్షికలో ప్రాసిన సంపాదకీయంపై గవర్నర్ దర్యాప్తుకు ఉత్తర్వు చేశారు.

డాక్టర్ వి. ఎస్. రూపా నాయకత్వాన గవర్నర్ కడచిన సంవత్సరం దర్యాప్తుసంఘం నియమించారు.

రెండు యూనివర్శిటీ పాలకవర్గం సమావేశమైనపుడు నివేదికను పరిశీలిస్తారు.

1974లో జరిగిన బి. ఎస్సి. పరీక్షలో వైస్ ఛాన్సలర్ శ్రీ ఎన్. పి. నాథ్ కుమారుడు దేవకిరణ్‌కు లెక్కలు మొదటి పేపరులో 16 మార్కులు రాగా 51 మార్కులకు, రెండవ పేపరులో 50కి 25 మార్కులు వచ్చినట్టుగా చీఫ్ హెడ్ రేటర్ దిద్దారని దర్యాప్తు కమిటీ కనుగొన్నది.

విద్యార్థులకు చీఫ్ హెడ్ రేటర్ ఉల్లం పించడం అక్రమాలకు ఆధారంగా వున్నదని కమిటీ అభిప్రాయ పడింది.

సాదత్ జోర్డాన్ పర్యటన

కైరో, జనవరి 6— రాజు హుస్సేన్ ఆహ్వానంపై ఈజిప్టు ప్రెసిడెంట్ అన్వర్ సాదత్ జోర్డాన్‌లో పర్యటించగలరని జోర్డాన్ ప్రధాని జియాద్ రిఫాయి తెలియజేసినట్టు అల్-అహ్రామ్ ప్రకటించింది.

అమెరికాపై రష్యా ఆధిక్యత

మాస్కో, జనవరి 6— పెట్రోలు, బొగ్గు, దుక్కిఇనుము ఎగుమతులు ఉత్పత్తిలో రష్యా కడచిన సంవత్సరం అమెరికాపై ఆధిక్యత సంపాదించిందని ప్రముఖ సోవియట్ జర్నలిస్టు తెలియజేశారు.

ముఖ్యమైన ఈ సరకుల ఉత్పత్తిలో రష్యా ప్రస్తుతం ప్రపంచంలో మొదటి దేశమని యూరియోకాన్ పేర్కొన్నారు.

అమెరికా, రష్యాల వాణిజ్యం

రష్యాతో చేసుకొనే వాణిజ్యం విషయంలో ఋణాలపై ఆంక్షలు విధించడానికి అమెరికా పట్టుపట్టినట్లయితే రష్యాతో వ్యాపారాన్ని అమెరికా కోల్పోతుంది. రష్యాతో వ్యాపారం మరొక పెట్టుబడిదారి దేశం సంపాదించుకొంటుంది.

అమెరికా వాణిజ్య బిల్లుపై రష్యా చేసిన రాజా విమర్శలలో అయిన అలా హెచ్చరించారు.

బ్రెజ్నెవ్‌కు అస్వస్థత

చికాగో, జనవరి 6— సోవియట్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు బ్రెజ్నెవ్ బల్గేరియాతో దాదాపుతుబ్బుతు. శనివారంనాడు వెలువడిన ఒక వ్యాసంలో ఫ్రాన్సిస్ టాల్బట్ అలా పేర్కొన్నారు.

చైనాపు వ్యాపారంలో దెబ్బ

న్యూయార్క్, జనవరి 6- సాధారణంగా చైనా [illegible] వెల్లడైనే గాని [illegible] పట్టుయి చేయడు. అలాంటిది 1974లో మొట్టమొదటిసారిగా పెద్ద లోటు ఎదుర్కొన్నదని అమెరికా ఆర్థికాంశాక సంస్థల సర్వేలో వెల్లడైంది.

లోటు 73 కోట్ల 60 లక్షల డాలర్లు వుంటుందని సిటి నేషనల్ బ్యాంకు అంచనా వేసింది.

వాటర్‌గేట్ వివాదం

వాటర్ గేట్‌లో దొంగతనం జరుగుతుందని ముందుగా మాజీ ప్రెసిడెంటు నిక్సన్‌కు తెలుసునని తాను అనుకోవడంలేదని చీఫ్ ప్రాసిక్యూటర్ "జిమ్" వర్లక విలేకరితో అన్నారు.

దొంగతనం చేయవలసిందిగా నిక్సన్ ఆదేశించలేదని డేమ్స్ నీతి స్పష్టంచేశారు

కల్లాఘన్ ప్రకటన

దార్ఎస్ సలాం, జనవరి 6 — ఆఫ్రికాలో తన ప్రస్తుత పర్యటన రొడీషియా భవిష్యత్తుకు సంబంధించిన రాజ్యాంగ సంబంధమైన కడసారి సంప్రతింపులకు వాంది అని బ్రిటిషు విదేశాంగ శాఖ కార్యదర్శి కల్లాఘన్ నిన్న రాత్రి ఇక్కడి విలేకరుల సమావేశంలో ప్రకటించారు.

సి.ఐ.ఏ వ్యవహారాలపై దర్యాప్తుకు కమిషన్

వాషింగ్టన్, జనవరి 6— అమెరికాలో సి.ఐ.ఏ గూఢచారి చర్యలు జరిపినదంటూ వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు ప్రెసిడెంట్ ఫోర్డ్ కమిషన్‌ను నియమించారు. వైస్ ప్రెసిడెంట్ నెల్సన్ రాక్‌ఫెల్లర్ నాయకత్వం వహించారు.

ఆ కమిటీలో ఎనిమిదిమంది సభ్యులు వుంటారు.

పర్వతారోహకుల మృతి

మెహరాస్, జనవరి 6— ఇక్కడకు ఉత్తరానగల ఎల్‌బర్జ్ పర్వతాలను అధిరోహించడానికి ప్రయత్నించిన అర్జుడు యువ పర్వతారోహకుల శవాలను కనుగొన్నట్లు నేషనల్ ఇండియన్ టెలివిజన్ సంస్థ ప్రకటించింది.

నమ్మె కాలంలో విద్యుత్ సరఫరా నిర్వహణకు తగిన ఏర్పాట్లు

కడప డివిజినల్ ఇంజనీరు వెల్లడి

కడప, జనవరి 6 — ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డు అధికారులు, ఉద్యోగుల నడుమ సంప్రతింపులు విఫలం కావడంతో రాష్ట్రంలోని చుట్టుప్రక్కల ప్రాంతాలలో లైన్ ఇన్‌స్పెక్టర్ క్యాడర్ వరకు సిబ్బంది రేపటినుంచి నిరవధిక సమ్మె ప్రారంభించనున్నారు

రేపటినుంచి సమ్మె ప్రారంభించనున్నట్టు కార్మికులు లాగడే ఒక నోటీసు ఇచ్చినందువల్ల, ఇప్పుడు కొత్తగా నోటీసు ఇవ్వనక్కర లేదన్న అభిప్రాయంతోనే చర్చలు విఫలమైన పిదప కొత్తగా నోటీసు ఇవ్వలేదు అని తెలుస్తున్నది.

డివిజనల్ ఇంజనీరు (అపరేషన్) శ్రీ వి. నారాయణరెడ్డి నెల్లిక్కడ "ఆంధ్రజ్యోతి" విలేకరితో మాట్లాడుతూ, కార్మికులు సమ్మె ప్రారంభించిన పక్షంలో విద్యుత్ సరఫరా నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలియచేశారు.

విద్యుత్ ఎంపాయీస్ యూనియన్ సభ్యులు సమ్మెలో పాల్గొనరాదు

విజయవాడ, జనవరి 6— సమ్మెలో విద్యుత్ ఎంప్లాయీస్ యూనియన్ సభ్యులు పాల్గొనరని యూనియన్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ శ్రీ వి. హెచ్. కె. శర్మ ఒక పత్రిక ప్రకటనలో తెలియచేశారు.

అందరికీ ఆమోదకరంగా ఈ విషయంలో పరిష్కారం కుదరగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

కొత్త ఇంగ్లీషు పుస్తకాలు

కేంద్రం, రాష్ట్రాల సంబంధాలు

"జ్ఞిటీవల కేంద్రం, రాష్ట్రాల సంబంధాలు - ముఖ్యంగా ఆర్థికరంగంలో ఎన్నో ఒత్తిడులకు, అభిప్రాయభేదాలకు లోనైనాయి. అసహకారంతో పెనవిన్యాసాలు, నాస్యాలిక పరిస్థితులు, ఆర్థికాభివృద్ధి స్థాయిలు, వనరుల అందుబాటు మొదలైనవి ఈ సమస్యను మరింత క్లిష్టంచేస్తున్నాయి."

—అని డాక్టర్ జె. ఎస్. శర్మ వ్రాసింది పీజం.

"ది యూనియన్ అండ్ ది స్టేట్స్" అన్న పుస్తకంలో డాక్టర్ శర్మ ఈ కొత్త సవాళ్ళను పరిశీలించి, వాటిని ఎదుర్కొనే మార్గాలను సూచించారు. (స్టర్లింగ్ పబ్లిషర్స్, ఏ బి/9, సఫదర్ జంగ్ ఎన్‌క్లేవ్, న్యూఢిల్లీ-16 వెల: 60 రూపాయలు.)

అనేక కారణాలవల్ల కేంద్ర ప్రభుత్వాధికారం కొంత లగ్గుకున్నది మొదట ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభమై, పిమ్మట మహారాష్ట్ర, గుజరాత్‌లకు ప్రాకి, ఇప్పుడు బీహార్‌లో ప్రభుత్వాధికారదిక్కరణ అనేది సాగుతున్నది. శక్తివంతమైన ప్రభుత్వాధికార దిక్కరణ జరగకుండా వుండాలంటే, మన ఫెడరల్ వ్యవస్థను కాపాడాలంటే, డాక్టర్ శర్మ సూచనలను పరిశీలించాలి. వాంఛనీయమైన వాటిని అమలు పరచాలి.

ఒక మహర్షి, ఒక మహాకవి

"సేర్స్ ఆఫ్ ఇండియన్ లిటరేచర్" అన్న పేరుతో కేంద్రసాహిత్యఅకాడమీవారు రూపొందిస్తున్న సాహిత్యం ఒక చిన్న గ్రంథాలయంగా మారుతున్నది. ఈ శీర్షికలో కొత్తగా వెలువడిన గ్రంథాలు— "మహర్షి దేవేంద్రనాథ్ టాగోర్", "కంబన్". వీటిలో మొదటి గ్రంథ రచయిత నారాయణ్ చౌధురికాగా, రెండవదాని రచయిత ఎస్. మహరాజన్. (ఒక్కొక్క పుస్తకం వెల రెండున్నర రూపాయలు).

మహర్షిది నిండు జీవితం. ఆయన జీవితానికి సంబంధించిన చారిత్రాత్మకమైన సమాచారం చాలా ఈ పుస్తకంలో వున్నది.

ఇక కంబన్‌ను గురించి మనకు తెలిసినంతలో ఆయన క్రీస్తుశకం తొమ్మిదవ శతాబ్దంలో జన్మించి, పరజీవితం డవిమాత్రమే, మిగిలినదంతా ఆయనను గురించిన కథలే.

అందువల్ల, చౌధురిపని కాక, కంబరామాయణాన్ని గురించి మహారాజన్ తనకున్న ప

హింసా ధోరణులను ఖండిస్తూ తీర్మానాలు

కాంగ్రెసు శిబిరాలలో ఆమోదించాలని పి. సి. సి. లకు ఎ. ఐ. సి. సి. ఆదేశం

న్యూఢిల్లీ, జనవరి 6— రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా మృతికి కారణమైన హింసాధోరణులను ఖండిస్తూ రాష్ట్ర కాంగ్రెసు శిబిరాలలో తీర్మానాలు ఆమోదింపవలసిందిగా ఎ. ఐ. సి. సి. ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలను ఆదేశించింది.

కాంగ్రెసు కార్యకర్తల శిబిరాలు రద్దు చేయరాదని, అవికూడా శ్రీ మిశ్రా మృతికి సంతాపతీర్మానాలు చేయాలనికూడా ఎ. ఐ. సి. సి. ఆదేశించింది.

బీహార్‌లో జరగవలసిన మూడు రోజుల శిబిరం జరుగుతున్నట్టుగా ఈ నెల 18 నుంచి జరుగుతుంది. కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. కె. బరువా హాజరుకావలసిన ఎ. ఐ. సి. సి. వర్గాలు పేర్కొన్నాయి.

అలాగే ఈ నెల 21 నుంచి జరగవలసిన ఒరిస్సా శిబిరం, ఆదునుంచి జరిగే ఆంధ్రప్రదేశ్ శిబిరం, ఎనుమంచి జరిగే ఢిల్లీ శిబిరం విషయంలో ఎట్టి మార్పులు లేవు.

మంగళవారంనాడు మావలంకర్ హాలులో జరుగుతున్న ఢిల్లీ శిబిరంలో ప్రధాని శ్రీమతి గాంధీ ఉపన్యసిస్తారు.

న్యూఢిల్లీలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అసోసియేషన్ మహాసభకు ప్రారంభోత్సవం చేయడానికి ప్రతినిధులతో కలిసివస్తున్న ప్రధాని ఇందిరా గాంధి

నెహ్రూపట్ల రాజేన్‌బాబు అభిమానం

న్యూఢిల్లీ, జనవరి 6— కీర్తిశేషులు జవహర్‌లాల్ నెహ్రూపట్ల ప్రథమ రాష్ట్రపతి స్వర్గీయ డాక్టర్ రాజేంద్రప్రసాద్‌కు ఎంత ప్రేమానురాగాలున్నదో తెలిపే సంఘటన ఒకటి ఇటీవల ఇర్విన్ ప్రచురితమైన పుస్తకంలో వెల్లడైంది.

శ్రీ రాజేంద్రప్రసాద్‌కు సైనిక కార్యదర్శిగా పనిచేసిన డాక్టరు కిషన్‌సింగ్ చటర్జీ ఆయనపై రచించిన గ్రంథంలో ఒక సంఘటనను పేర్కొన్నారు.

శ్రీ రాజేంద్రప్రసాద్ పెద్దమొత్తం పొందిన బంగారు ఉంగరాన్ని డాక్టరు చటర్జీకి ఇస్తూ దానిని జవహర్‌లాల్‌కు తన బహుమతిగా ఇవ్వదలచుకున్నారట. దానిని ప్రతిపత్యం ధరించవలసిందిగా నెహ్రూకు చెప్పమని కూడా కోరారట.

ఉంగరం ఇవ్వనున్నట్టు నెహ్రూకు చెప్పారా అని శ్రీ చటర్జీ ప్రసాద్‌ను ప్రశ్నించగా ఆయన ఇలా అన్నారు:

"శ్రీ నెహ్రూ మెట్లపైనుంచి పడిపోయిన వార్త మీరు చదివేవుంటారు. ఇది అవశ్యకరం. శ్రీ నెహ్రూ మొత్తం పొందిన ఉంగరం ధరించడం మంచిదని కొందరు సూచించారు. అటువంటి సూచనలు ఆయన భారత చేయదని నాకు తెలుసు కనుక నేనే ఉంగరం తయారుచేయించి ఇవ్వాలని నిర్ణయించుకున్నాను. నా తరఫున ఈ ఉంగరం ఇస్తే ఆయన స్వీకరించవచ్చు."

కాని శ్రీ నెహ్రూ ఆ ఉంగరాన్ని ధరించకుండా జేబులో పెట్టుకున్నారట.

దేశంలో పన్నుల వసూళ్ళు పెరుగుదల

శ్రీ ప్రణబ్ ముఖర్జీ వెల్లడి

కలకత్తా, జనవరి 6— ఈ ఏడాది దేశంలో పన్నుల వసూళ్ళు, వివిధ వర్గాల నుంచి రెవెన్యూ వసూళ్ళు కుదిన ఏడాది కంటె బాగా పెరిగినట్టు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి ప్రణబ్ ముఖర్జీ వెల్లడించారు.

శ్రీ ముఖర్జీ ఢిల్లీ బయలుదేరేముందు పత్రికావారితో మాట్లాడుతూ పన్నుల ఎగవేసినట్టు అనుమానంగల వలువురి విషయంలో దర్యాప్తు జరుగుతున్నట్టు చెప్పారు.

ఎక్సైజు బెంగాల్‌లో ఈ ఏడాది 242 కోట్ల రూపాయల మేరకు ఆదాయం పన్ను వసూలు అయినదని, కిందటి ఏడాది 182 కోట్ల రూపాయలు మాత్రమే వసూలైనదని శ్రీ ముఖర్జీ చెప్పారు.

కొత్త పరివంగడం పూసా-140

వ్యవసాయ పరిశోధన సంస్థలో తయారీ

న్యూఢిల్లీ, జనవరి 6— భారత వ్యవసాయ పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో తీవ్ర పరిశోధనలు జరిపి, అధికదిగుబడి నిచ్చేదేగాక, మంచి బసుమతి బియ్యానికి పుట్టినిల్లుగల కొత్త పరివంగడాన్ని సృష్టించింది. సంస్థ కార్యదర్శి డాక్టరు ఇ. ఎ. సిద్దిఖి ఈ విషయం తెలిపారు.

ఇండియన్ సైన్సు కాంగ్రెస్‌లో ఆయన ప్రసంగిస్తూ "పూసా-140" అనే పరివంగడాన్ని రూపొందించినట్టు చెప్పారు. బసుమతి-370 రకాన్ని, అధికాలుబడి పరివంగడాలతో కలపడంద్వారా ఈ పూసా-140 పరివంగడాన్ని సృష్టించారు.

పూసా-140 కొత్త పరివంగడం హెక్టారుకు 50 క్వింటాళ్ళు పండుతుందని ఆయన అన్నారు.

ప్రస్తుతం దీనిని ప్రయోగాత్మక ప్రాతిపదికపై ఉత్పత్తి చేస్తున్నారు. మార్కెట్టుకు ఇంకా విడుదల చేయలేదు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి హైదరాబాద్ రాక

హైదరాబాద్, జనవరి 6— కేంద్ర హోంమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేటి రాత్రి న్యూఢిల్లీనుంచి ఇక్కడకు వచ్చారు. ఆయనకు పీయూనాశ్రయంలో మంత్రులు, లెజిస్లేచర్లతోసహా పలువురు కాంగ్రెసు వాదులు స్వాగతం చెప్పారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి గౌరవార్థం గవర్నర్ శ్రీ అంధారియాదేశాయి విందు ఏర్పాటుచేశారు. ఆ విందులకు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు కూడా హాజరైనారు.

ఉత్తరపాకిస్తాన్‌లో భూకంపం

న్యూఢిల్లీ, జనవరి 6— ఉత్తర పాకిస్తాన్‌లోని దివంగ్రామంలో నేడు భూమి తీవ్రంగా కంపించింది.

భూకంపన కొనసేపే పుందని. అయితే ప్రాణనష్టంగాని, ఆస్తినష్టంగాని జరగలేదని పాకిస్తాన్ రేడియో తెలిపింది.

గంగానదిలో శ్రీ మిశ్రా అస్థికల నిమజ్జనం

మంగళవారం జరుపనున్నట్టు బంధువుల వెల్లడి

పాట్నా, జనవరి 6— విన్న బలువా జిల్లా గ్రామంలో దహనంచేసిన శ్రీ ఎల్. ఎన్. మిశ్రా చితాభస్మాన్ని వచ్చే మంగళవారంనాడు సీమరియావద్ద గంగానదిలో నిమజ్జనం చేస్తారని ఇక్కడ శ్రీ మిశ్రా బంధువులు తెలియజేశారు.

ఆయన అస్థికలున్న కలశాన్ని ప్రత్యేక గంజ్‌నుంచి బరౌనికి ప్రత్యేక రైలులో తీసుకువచ్చి, అక్కడినుంచి ట్రక్కులో సీమరియా ఘాట్ తెస్తారు.

శ్రీ మిశ్రా చితాభస్మాన్ని కన్యాకుమారి, హరిద్వార్, అలహాబాద్, వారణాసిలలో కూడా నిమజ్జనం చేస్తారు.

మిశ్రా మృతిపై దర్యాప్తువల్ల ఫలితం మరింత గందరగోళం

—శ్రీ డాంగే వ్యాఖ్య

తిరువేంద్రం, జనవరి 6— రైల్వేల మంత్రి శ్రీ ఎల్.ఎన్. మిశ్రా మరణానికి కారణాలు తెలుసుకొనేందుకు దర్యాప్తు జరిపించడం "మన రాజకీయాలను మరింత గందరగోళ పరచడమే"నని కమ్యూనిస్టు పార్టీ చైర్మన్ శ్రీ డాంగే వేడిక్కడ పేర్కొన్నారు.

ఆయన ఇక్కడ ఒక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, శ్రీ మిశ్రాను హత్య చేయడం ప్రధానిని హత్య చేయడంతో తుల్యమైన దారుణ చర్యగా వర్ణించారు.

ఈ హత్యతో ఒక పరిస్థితి నమసిపోయి, మరొక సమస్య ఏర్పడిందన్న సంగతి అందరు గుర్తించాలని కూడా శ్రీ డాంగే పేర్కొన్నారు.

అభ్యుదయ శక్తుల పురోగమనం, అధికారంలో వున్న పార్టీ అస్తి హక్కులను పెక్కుసార్లు పరిమితం చేయడంతో అభివృద్ధి విరోధక శక్తులు భీకరమైనవని, వాటికి సామ్రాజ్యవాదుల మద్దతు లభించిందని ఆయన ఆరోపించారు.

ఈ శక్తులను ఎదుర్కొనవలసిన పరిస్థితి అనన్యమైనదని. ఈ విధంగా "నాచిరకాల మిత్రుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ప్రారంభించిన [illegible] అనిర్వచించింది" అని సి. పి. ఐ. చైర్మన్ శ్రీ డాంగే అన్నారు.

"సామ్రాజ్యవాద శక్తులకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటం నుంచి ప్రజల దృష్టి మరల్చడమే పూర్తి విప్లవం లక్ష్యమని, మొత్తం ప్రజాస్వామ్య ఉద్యమం అభివృద్ధి కార్యకలాపాలు ఈ ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నవని సి. పి. ఐ. నాయకుడు హెచ్చరించారు.

కొన్ని నెలల క్రితం పాట్నా ప్లాట్‌ఫారమ్ మీద శ్రీ జ్యోతిబసుపై కాల్పులు జరగడం (ఆయన తప్పించుకొన్నాడు) మరొక వ్యక్తి చనిపోవడం శ్రీ డాంగే గుర్తుచేశారు.

ఆనాటి సంఘటనపై దర్యాప్తు జరగలేదని, ఈ రోజు వరకు హంతకుడు దొరకలేదని కూడా ఆరోపించారు.

ఆ సంఘటనపై దర్యాప్తు జరపాలని కామ్రేడ్ నంబూద్రిపాద్ ఎందుకు కోరలేదు? అని శ్రీ డాంగే ప్రశ్నించారు.

ఇలా అన్నారు:

"లేకపోతే శ్రీ జ్యోతిబసు కాల్పులకు గురికావాలనే వారు కోరుకొన్నారా?" అని వ్యాఖ్యానించారు.

సమ్మె తరవాత పెక్కు క్రమశిక్షణ చర్యలకు గురైన రైల్వే ఉద్యోగులను తిరిగి చేర్చుకోవాలని శ్రీ మిశ్రా ప్రయత్నించారని కాని, "అభివృద్ధి విరోధకులైన రైల్వేబోర్డు, చైర్మన్, ఉద్యోగులకు ప్రాతినిధ్యం వహించిన బోర్డు సభ్యుడు" అయిన ప్రయత్నానికి విఘాతం కల్పించారని కూడా శ్రీ డాంగే ఆరోపించారు.

"మన ప్రజాస్వామ్య వ్యవస్థను" అంతం మొందించడానికి అభివృద్ధి విరోధకులైన అధికారులు, గుత్తపెట్టుబడిదారులు, పెద్ద భూస్వాములు ప్రయత్నించారని ఆయన ఆరోపించారు.

కాంగ్రెసులో అభివృద్ధి విరోధకులున్నమాట వాస్తవమేనని. అయితే అభ్యుదయవాదులు కూడా కలరని. ఈ అభ్యుదయవాదులలో వామపక్ష ప్రజాతంత్రశక్తులు కలసి మన పురోగమనాన్ని దెబ్బతీసే శక్తులను ఓడించాలని కూడా శ్రీ డాంగే అన్నారు.

కేరళ ప్రభుత్వం

శ్రీ డాంగే వ్యాఖ్య

కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీలతో కలసి కేరళలో మిశ్రమ ప్రభుత్వంఏర్పాటు చేయడం మంచి ప్రయోగమే నని కూడా ఆయన వ్యాఖ్యానించారు.

"మార్క్సిస్టులు, కేరళ కాంగ్రెసుకూడా చేరితే బాగుండేది" అని, అప్పుడు అది ఆదర్శప్రాయమైన వామపక్ష ప్రజాస్వామ్య ప్రభుత్వ మయ్యేదని కూడా శ్రీ డాంగే అన్నారు.

కమ్యూనిస్టుపార్టీతో కాంగ్రెసు తెగతెంపులు చేసుకొంటే ఏమవుతుందని ఒక విలేకరి ప్రశ్నించగా అప్పుడు కాంగ్రెసు అభ్యుదయ పార్టీ కాకూడదని అన్నారు.

తమిళనాడు ప్రభుత్వం ప్రస్తుత సంవత్సరంలో గృహనిర్మాణ కార్యక్రమాలకు మొదటి కేటాయింపుగా పదిహేను కోట్ల రూపాయలను మంజూరు చేసినట్టు తిరుచిరాపల్లి వార్త.

"వేదికపైకి బాంబు విసిరే అవకాశం లేదు"

పాట్నా, జనవరి 6— గ్రాండ్ గేట్ లైన్ ప్రారంభోత్సవం సందర్భంగా, ఇటీవల పస్రా సిపూర్‌లో జరిగిన ఉత్సవంలో వేదికపైకి బాంబును విసరడానికి అవకాశాలు లేవని, ఆ నాడు బాంబు దాడిలో గాయపడిన కానిస్టేబుల్ పట్టుబడ్డు శ్రీ రమాకాంత్ ఝా అన్నారు.

వేదికపై తివాసీ అమర్చిన అంతకు ముందే బాంబును వుంచి, ఆ తర్వాత ప్రేలే విధంగా ఏర్పాటుచేసి వుంటారని ఆయన అన్నారు.

సమస్తిపూర్‌నుంచి తిరిగి వచ్చిన తర్వాత ఆయన పత్రికలవారితో మాట్లాడుతూ, బాంబు కనెక్టింగ్ వైర్లు, బెలిపోస్, లోడెడ్ స్పీకర్, ఇతర విస్ఫోటక వస్తువులతో కలసిపోయివుండవచ్చు అన్నారు.

సమస్తిపూర్‌లో తనను కలుసుకున్న సి. బి. ఐ అధికారులకు ఇవే అభిప్రాయాలు తెలిపానని ఆయన అన్నారు.

బాంబుదాడి ఘటనలో రైల్వే ఉద్యోగుల హస్తం వున్నట్టు అనుమానం ఆయన వెలిబుచ్చారు.

సమస్తిపూర్ డివిజన్‌లోని రైల్వే ఉద్యోగుల భావాలను ఆ ఘటనపైన ఢిల్లీ కేంద్ర, రాష్ట్ర సూచనలకనుగుణంగా పరిశీలించి, ఇతర విస్ఫోటక వస్తువులతో కలసిపోయివుండవచ్చు అన్నారు.

సమస్తిపూర్‌లో తనను కలుసుకున్న సి. బి. ఐ అధికారులకు ఇవే అభిప్రాయాలు తెలిపానని ఆయన అన్నారు.

బాంబుదాడి ఘటనలో రైల్వే ఉద్యోగుల హస్తం వున్నట్టు అనుమానం ఆయన వెలిబుచ్చారు.

సమస్తిపూర్ డివిజన్‌లోని రైల్వే ఉద్యోగుల భావాలను ఆ ఘటనపైన ఢిల్లీ కేంద్ర, రాష్ట్ర సూచనలకనుగుణంగా పరిశీలించి, ఇతర విస్ఫోటక వస్తువులతో కలసిపోయివుండవచ్చు అన్నారు.

గత మేలో రైల్వే సమ్మె సందర్భంగా అధికారులు తీసుకున్న చర్యల పట్ల రైల్వే ఉద్యోగులు ఇంకా కోపంతోనే వున్నారని ఆయన చెప్పారు.

నాగార్జునసాగర్ కాంగ్రెసు శిబిరం

శ్రీ అజీజ్ ఇమామ్‌చే ప్రారంభోత్సవం

హైదరాబాద్, జనవరి 6— నాగార్జునసాగర్ వద్ద మంగళవారంనుంచి మూడు రోజులపాటు జరగనున్న ప్రదేశ్ కాంగ్రెసు శిబిరానికి ఎ. ఐ. సి. సి. కార్యదర్శి అజీజ్ ఇమామ్ ప్రారంభోత్సవం చేస్తారు.

ఈ శిబిరానికి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. కె. బరువా ప్రారంభోత్సవం చేయవలసివుంది కాని శ్రీ మిశ్రామృతివల్ల ఆయన తన పర్యటనను రద్దుచేసుకొన్నారు.

నాగార్జునసాగర్ కాంగ్రెస్ సభలకు స్పెషల్ బస్సులు

హైదరాబాదు, జనవరి 6— ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యాన నాగార్జునసాగర్‌లో జరుగనున్న రాష్ట్ర స్థాయి శిక్షణ శిబిరంలో పాల్గొనేవారికి ఏప్రిల్ 16 నుంచి ఆరు గంటలకు డీలక్స్ బస్సులు ఏర్పాటుచేసినట్టు పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ వీరమాచనేని వెంకటపరాయణ నేడు ఒక ప్రకటన చేశారు.

శిబిరంలో పాల్గొనే అభ్యర్థులు, ప్రతినిధులు గాంధీభవన్‌కు హాజరుకావాలని ఆయన కోరారు.

రెండవ పంటతో ఆహార పరిస్థితి చక్కబడే అవకాశం

కేంద్ర వ్యవసాయ మంత్రి ఆశాభావం

న్యూఢిల్లీ, జనవరి 6— రెండవ పంట దిగుబడి ఆశాజనకంగా వున్నదని, పంట వచ్చిన తరువాత దేశంలో ఆహార పరిస్థితి కుదుటపడగలదన్న విశ్వాసాన్ని కేంద్ర వ్యవసాయ శాఖమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ నేడు వ్యక్తం చేశారు.

దేశం ఉత్తరప్రాంతంలో పెక్కుచోట్ల వర్షాలు సకాలంలో ఆహారధాన్యాలు దెబ్బతినడంవల్ల ఆహారధాన్యాలు పండించిన రెండు రాష్ట్రాలు పంటలకోసం ఎదురుచూస్తున్నాయని ఆయన అన్నారు.

1973-74లో పంటలు పండించే పోటీలో గెల్చి కృషి పండిత్ అవార్డు పొందినవారికి బహుమతి ప్రదానోత్సవం చేసే సభలో ప్రసంగిస్తూ ఆయన అన్నారు.

ధాన్యం ఉత్పత్తిలో మహారాష్ట్రలో పరిత్నగిరి జిల్లా రాలగాన్ సిద్ధి గ్రామానికి చెందిన శ్రీ శంకర్‌కృష్ణుడు, గోదావరి ఉత్పత్తిలో మధ్యప్రదేశ్‌లో ఛత్రపూర్ జిల్లా లాల్‌కుడి గ్రామానికి చెందిన షాహిద్‌లాల్‌కు అవార్డు లభించింది.

వీరిద్దరికీ చెరి 3000 రూపాయల బహుమతి, "కృషి పండిత్" పట్టా ఇచ్చారు.

భారతీయ రైతు విరళకాస్యుడైనా తెలివైన వాడని శ్రీ జగజీవన్‌రామ్ కొనియాడారు.

సూచిత వ్యవసాయ విధానాలను అనుసరించడానికి సర్వదా సిద్ధంగావున్న రైతు, వ్యవసాయం కొత్తజుట్టు. ఏ సరుకు కావాలకు సహకారంతో ఆహారోత్పత్తిలో దేశం స్వయంసమృద్ధి సాధించగలదన్న నమ్మకాన్ని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి వెలిబుచ్చారు.

ఆహార ధాన్యాల దిగుమతి దేశ ప్రజలకు ఆత్మస్థైర్యతా భావాన్ని కలిగించిందని. అందువల్ల ఆహారంలో స్వయం సమృద్ధి అవసరమని ఆయన అన్నారు.

బంగ్లాలో ఉగ్రవాదులు

ధాకా, జనవరి 6— మైమన్‌సింగ్ జిల్లా బాలాపూర్‌లోని జాతీయంచేయబడిన ఒక బ్యాంకుకి చెందిన గస్తీ పోలీసులపై ఉగ్రవాదులు దాడి చేసి ఎనుగుపాటులను అపహరించుకుపోయారు.

గస్తీ పోలీసులను విరామ్‌పురియా చేరగానే, తుపాకులు అపహరించబడ్డాయని పోలీసులు తెలియజేశారు.

రెండు పాఠశాలల భవన నిర్మాణానికి 35 వేలు

గూడూరు ప్రముఖుల వితరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు, జనవరి 6— నెల్లూరు జిల్లా గూడూరు మునిసిపల్ సెకండరీ ఎలిమెంటరీ పాఠశాలల ఉపాధ్యాయుల సహకారం మొన్న ఎలిమెంటరీ పాఠశాలలలో మునిసిపల్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ ఎస్.అప్పారావు అధ్యక్షతన జరిగినది.

లయన్స్‌క్లబ్ అధ్యక్షులు

సభలో క్లబ్బు సి. ఆర్. రెడ్డి మాట్లాడుతూ తమ తరఫున పేరుతో మునిసిపల్ ఎలిమెంటరీ పాఠశాల భవన నిర్మాణానికి రు. 25 వేలు విరాళంగా ఇవ్వబోతున్నట్టు ప్రకటించారు.

మరొక దాత కూడా లయన్స్‌క్లబ్‌తరఫున పదివేల రూపాయలకు మరొక ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి విరాళమివ్వబోతున్నట్టు తెలిపారు.

కమిషనరు శ్రీ అప్పారావు, ఉపాధ్యాయులు శ్రీ కె. సుబ్బారావు, శ్రీ టి. కాంతయ్య మాట్లాడుతూ శ్రీ రెడ్డి వితరణశీలతను ప్రశంసించారు. శ్రీమతి ఎ. సుబ్బమ్మ వందన సమర్పణతో సభ ముగిసినది.

"ప్రస్తుత పరిస్థితిలో సమ్మె తగదు"

విద్యుచ్ఛక్తి కార్మికులకు శ్రీ శేషాచలం విజ్ఞప్తి

ఏలూరు, జనవరి 6— విద్యుచ్ఛక్తి సంస్థ అర్థికంగా ఎట్టి ఇబ్బందులకు ఎదుర్కొంటున్నా, అయిదు సంవత్సరాల పైగా సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు పని నుంచి తొలగించడం అనుచితమని పేర్కొంటూ, అయితే ఆర్థిక వ్యవస్థ క్లిష్టదశను ఎదుర్కొంటున్న ఈ తరుణంలో విద్యుచ్ఛక్తి కార్మికులు సమ్మె చేయడం సముచితం కాబోదని, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ శ్రీ టి. శేషాచలం నేడొక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

ఎస్. ఎం. ఆర్. కార్మికులను రిక్రూట్ చేయకుండా నిరాకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం అదనపు నిధులు మంజూరు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఇయూనియన్ నాయకులు సమాజంపట్ల తమ బాధ్యతలను గుర్తించి రైతులకు, పార్శ్వకార్మికులకు పెక్కు ఇబ్బందులను గురిచేసే చర్యలు గైకొనవలదనికూడా శ్రీ శేషాచలం తన ప్రకటనలో కోరారు.

కేంద్ర నౌకామంత్రి సూచనకు రేవుకార్మికుల సమ్మె తిరస్కృతి

కలకత్తా, జనవరి 6— ఈ నెల 18 నుంచి జరపతలపెట్టిన సమ్మెకు నందించి చర్చల నిమిత్తం కేంద్ర నౌకా, రవాణాశాఖ మంత్రి చేసిన విజ్ఞప్తిని నౌకా, రేవు కార్మికుల సమాఖ్య త్రోసిపుచ్చింది.

ఉద్యోగుల కోసం మంత్రినుంచి టెలిగ్రామ్ వర్తమానం అందిందని సమాఖ్య అధ్యక్షుడు ఇంద్రజిత్ గుప్త చెప్పారు.

ఎలుకల పెరుగుదలతో బొంబాయి నగరానికి ప్లేగువ్యాధి ప్రమాదం

న్యూఢిల్లీ, జనవరి 6— ప్లేగు వ్యాధి ప్రారంభమయ్యే ప్రమాద స్థాయికి బొంబాయి నగరం అభివృద్ధి చెందిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిపుణుడు ఒకరు ప్రకటించారు.

ప్లేగు వ్యాధిపై ప్రపంచ ఆరోగ్య సంస్థ కమిటీని నియమించింది. ఆ కమిటీలో సభ్యుడు అలా హెచ్చరించారు.

డాక్టర్ పి. జె. డిమోర్స్ ఇక్కడ జరుగుతున్న కాంగ్రెసులో మాట్లాడుతూ ఒకప్పుడు హిమాలయాలలో మాత్రమే వుండే ఎలుకలు ఇప్పుడు పొలాల స్థానంలో భవంతులు లేచేపరికి అని నగర ప్రవేశం చేసినాయని చెప్పారు.

పొలాలలో వుండేరకం (బాండికోట్ బెంగాలీనస్) ఎలుకలు ఎక్కువ నష్టం చేయడమేకాక ప్లేగువ్యాధిని వ్యాపింపజేయగలవని. ఇళ్ళలో వుండే రకం (రాటస్ రాటస్) ఎలుకలు ప్లేగు క్రిములకు ఆశ్రయకొంటాయని డాక్టర్ డిమోర్స్ పేర్కొన్నారు.

బొంబాయిలోని హాఫ్‌కిన్ ఇన్‌స్టిట్యూట్‌లో ఆయన పనిచేశారు.

కొంతకాలక్రితం బొంబాయి జనాభాలో ఒకటి శాతం వుండే ప్లేగువ్యాధి కారణమైన ఎలుకలు వుండేవని "నగరం అభివృద్ధి చెందినంతలో వాటి సంఖ్య జనాభాలో 4% శాతానికి పెరిగింది" అని ఆయన హెచ్చరించారు.

ఎలుకల సంఖ్య పెరగడంవల్ల ఆరోగ్య సమస్యలు పెరిగే ప్రమాదం కలదని డాక్టర్ హెచ్చరించారు.

కప్పుల ఎగుమతివల్ల ప్రమాదం

కప్పుల రాష్ట్రాను ఎగుమతి చేయడంవల్ల మానవ ఆరోగ్యానికి ప్రమాదం ఏర్పడుతుందని ఎంటమాలజీ నిపుణులు చేసిన క్రిములను తినే కప్పలసంఖ్య తగ్గిపోతుందని డాక్టర్ డిమోరే అన్నారు.

పరిసరాలకు నాశనం చేసే క్రిములను కప్పలు తింటాయని. కిలో బరువుగల కప్పను అరు వందల గ్రాముల బరువుగల లేదా పరిపేల పురుగులను తింటుందని అన్నారు.

ఎండ్రిన్ లాంటి క్రిమిసంహారక ఔషధాలను వాడడంలో కప్పలేగాక వానపాములు కూడా చనిపోతున్నాయని, వానపాముల మలం ప్రకృతి సిద్ధమైన బలమైన ఎరువు అని, అలాంటి వానపాములు సంవత్సరానికి 15 టన్నుల మలం పనులుతూ వుంటాయని. 'ఎరువుల ఫ్యాక్టరీలు' అయిన వానపాములు క్రిమి సంహారక ఔషధాలతో చనిపోతున్నవని ఆయన హెచ్చరించారు.

బ్లాక్‌ఫీవర్ అల్లేసు కలుపంపల్ల పొట్టి రకం పరిత్తనాల దిగుబడులు పెరుగుతుందని భారతీయ వ్యవసాయం పరిశోధన సంస్థకు చెందిన మైక్రోబియాలజిస్టు డాక్టర్ జి. ఎస్. వెంకట రాజన్ తెలియజేశారు.

'పరి మొక్కలు' అన్న అంశంపై జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన అలా అన్నారు.

ప్రేలుడునుంచి విశ్వసృష్టి

బ్రహ్మాండ ప్రేలుడునుంచి ఈ విశ్వసృష్టి జరిగినదన్న సిద్ధాంతాన్ని ఉపకరణంలో రేడియో టెలిస్కోపు గుహాపరిశోధనలో జరిపిన పరిశోధనలు ధ్రువపరుస్తున్నాయి.

సైన్స్ కాంగ్రెసు సభలో ఆధునిక వ్యూహాలు ఈ విషయం తెలియజేశాయి.

రేడియో టెలిస్కోపు సహాయంతో భారతీయ శాస్త్రవేత్తలు 600 ఎక్స్ట్రాగెలాక్టిక్ రేడియో స్టార్లను కనుగొన్నారు.

సమానత్వం ప్రాతిపదికపై ఇండో-అమెరికన్ మైత్రి

మొయినిహాన్ వీడ్కోలు విందులో విదేశాంగ మంత్రి శ్రీ చవాన్ వివరణ

న్యూఢిల్లీ, జనవరి 6— ఇండియా, అమెరికాలమధ్య విభేదం ఏమీలేదని, సమానత్వం, పరస్పర గౌరవం ప్రాతిపదికగా రెండు దేశాల మధ్య సంబంధాలు మరింత విస్తృతం కావడానికి "గట్టి పునాది" కలదని విదేశాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడిక్కడ చెప్పారు.

పదవీ విరమణ చేస్తున్న అమెరికన్ రాయబారి శ్రీ మొయినిహాన్ గౌరవార్థం ఏర్పాటుచేసిన విందులో శ్రీ చవాన్ ప్రసంగిస్తూ ఇటీవల ఏర్పడిన ఇండో-అమెరికన్ జాయింట్ కమిషన్ ద్వారా రెండు దేశాల మధ్య సంబంధాలను అభివృద్ధి పరచుకోవాలని ఇండియా కోరుకున్నట్టు చెప్పారు.

ఉపఖండంలోని దేశాలమధ్య మామూలు సంబంధాలు, నెలకొల్పుకొనడానికి, సుస్థిర శాంతికి ఇండియాచేసిన కృషిని ఆయన వివరించారు. ఇందులో ఇండియా చేసిన కృషిని అమెరికా బలపరచడం పట్ల శ్రీ చవాన్ హర్షం వెలిబుచ్చారు.

ఇండో-అమెరికన్ సంబంధాలను మెరుగుపరచడంలో, ముఖ్యంగా పి. ఎల్. 480 పథకపు పరిష్కారంలో మొయినిహాన్ నిర్వహించిన పాత్రను ఆయన ప్రశంసించారు.

శ్రీ చవాన్ ప్రసంగానికి శ్రీ మొయినిహాన్ సమాధానం చెబుతూ రెండు దేశాల మధ్య సంబంధాలు మరింత పెంపొందగల పన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

శ్రీ యర్రమిల్లి నరసింహారావు మృతి

స్వాతంత్ర్య సమరయోధులు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తణుకు, జనవరి 6— సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమరయోధులు, ప్రముఖ రాజకీయవేత్త, రచయిత శ్రీ యర్రమిల్లి నరసింహారావు తమ 55వ ప్రాయం గత నెల 28వ తేదీన వెళ్లారు అనుపత్తిలో మరణించారు.

దాదాపు 40 సంవత్సరాలుగా ఆంధ్ర రాజకీయాలలో పార్శ్వద్ధ్రువ్రాంచి నొక్కి చెప్పి, కాంగ్రెసు పార్టీలలో అనేక బాధ్యతలను నిర్వహించిన శ్రీ నరసింహారావు నేతాజీ, జయప్రకాశ్ నారాయణ్, మద్దూరి అన్నపూర్ణయ్య, అశోక్ మెహతా, మరానీ వంటి అగ్రశ్రేణి జాతీయ నాయకులతో సన్నిహిత రాజకీయ జీవితం గడిపిన సమర్థ వీరుడు.

శ్రీ నరసింహారావు కాకినాడ కళాశాల నుంచి విద్యార్థినాయకునిగా 1940-43 సంవత్సరాలలో రెండుసార్లు కారాగార శిక్షను అనుభవించారు.

"ఆంధ్ర కేసరి ప్రకాశం", "నేతాజీ సుభాష్‌చంద్రబోస్", "అల్లూరి సీతారామరాజు" వంటి జీవిత చరిత్రలను, 'మదరాసు మనదే', 'హైదరాబాద్‌లో ప్రజా విప్లవం' వంటి ఆంధ్ర రాజకీయ ఉద్యమాలను వివరించే పుస్తకాలను రచించారు. పెక్కు గ్రంథాలను అనువదించారు.

'జవహర్‌లాల్ నెహ్రూ' జీవిత చరిత్రను ఆంగ్లంలో ఆయన రచించారు. 'భారత స్వాతంత్ర్య సమర చరిత్ర' అముద్రితంగా వున్నది. రాజమండ్రి నుంచి ఆ రోజులలో వెలువడిన 'జయభారత్'కు సంపాదకులుగా ఆయన వ్యవహరించారు.

ఇండియా, ఇరాక్‌ల మధ్య మరింత సహకారం

ప్రధాని పర్యటన సందర్భంలో పరిశీలించగలరట

న్యూఢిల్లీ, జనవరి 6—ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి జనవరి 18 వ తేదీనుంచి మూడు రోజులపాటు ఇరాక్ పర్యటించినప్పుడు రెండు దేశాలమధ్య సహకారాన్ని మరింత పటిష్ఠపరచుకొనడానికిగల అవకాశాల గురించి పరిశీలిస్తారు.

ఈ రెండు దేశాలు ఇప్పటికే పెట్రోల్ అన్వేషణవంటి కార్యక్రమాలలో సహకరించుకుంటున్నవి.



వాషింగ్టన్‌లో జరుగనున్న ప్రపంచ హింసా మహాసభల సందర్భంగా జనవరి 10 వ తేదీన విడుదలకానున్న 25 పైసల తపాలాబిళ్ళ

విజయవాడలో శ్రీ బ్రహ్మానందరెడ్డికి ఘన స్వాగతం

విజయవాడ, జనవరి 6— కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి హైదరాబాద్ నుంచి గుంటూరు వెళుతుండగా ప్రకాశం బారాజ్ వద్ద ఆయనకు యువజన కాంగ్రెసు కార్యకర్తలు ఘనస్వాగతం చెప్పి, పుష్పమాలలు వేసి సత్కరించారు.

అనంతరం కేంద్

తిరుపతిలో కంటి ఆసుపత్రి ఏర్పాటు

నేత్రవైద్య శిబిరం ప్రారంభ సభలో శ్రీ అన్నారావు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరుపతి, జనవరి 6— దేవస్థానం నిధులతో తిరుపతిలో చిన్నతరహా కంటి ఆసుపత్రిని ఏర్పాటుచేయగలమని తిరుపతి దేవస్థానం బోర్డు చైర్మన్ శ్రీ అన్నారావు చిన్న ఇక్కడ సరోజినీదేవి కంటి చికిత్సా శిబిరాన్ని ప్రారంభిస్తూ ప్రకటించారు.

డాక్టర్ శివారెడ్డి విజ్ఞానపై ఆయన అలా విజ్ఞప్తి చేశారు.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ రాజగోపాలరాజు అధ్యక్షత వహించారు.

హిందూనంస్కృతి వ్యాప్తికి దేవస్థానం పెక్కు పథకాలు చేపట్టిందని, అంతేగాక పెక్కు ప్రజాహిత సంస్థలు నెలకొల్పిందని ఆయన ప్రకటించారు.

పెద్దిఎత్తున డాక్టర్ శివారెడ్డి నేత్రవైద్య శిబిరం ప్రారంభించదలచినట్లయితే ముందు తిరుపతిలో ప్రారంభించవలెనని శ్రీ రాజగోపాలరాజు కోరారు.

"దేవస్థానం నిధులతో తిరుపతిలో నేత్రవైద్య శిబిరం నడపడం ఇది మూడవసారి అని, దీనితో ఇప్పటికి 53 శిబిరాలు నడిపినట్లు డాక్టర్ శివారెడ్డి తెలియజేశారు.

శ్రీ శ్రీనివాసులు నాయుడు వందన సమర్పణ చేశారు.

పరీక్షలలో కాపీల నిరోధానికి చిట్కాలు

న్యూఢిల్లీ, జనవరి 6— పరీక్షలలో అభ్యర్థులు కాపీకొట్టడం నిరోధించడానికి ప్రముఖ బ్రిటిష్ విద్యావేత్త ఒకరు చిన్న చిట్కా కనుగొన్నారు.

ప్రతి పరీక్షలోను వీలైనన్ని ఎక్కువ ప్రశ్నలు ఇస్తే, అభ్యర్థి చాలా వేగంగా పూర్తిచేయవలసి వస్తుంది. దానితో వెనుక కూర్చొని దాపరి కాపీచేయడానికి అవకాశం వుండదు. దీనికితోడు విద్యార్థులకు అదనంగా ఒక తెల్లకాగితమో, బ్లాటింగ్ పేపరో ఇస్తే దానితో సమాధాన పత్రాలను మూసివేయవచ్చు. కాపీ చేసేవాడికి వీలు చిక్కకుండాపోతుంది.

ఇంకొక రెండు పద్ధతులను కూడా ఆయన సిఫారసు చేశారు. ప్రతి విద్యార్థి సమాధానపత్రంపై తన నెంబరుతోపాటు తనకు కుడి, ఎడమల వైపు కూర్చున్న అభ్యర్థుల నెంబర్లు కూడా వేసేటట్లు చూడాలి అందువల్ల కూడా కాపీకొట్టేవారు భయపడతారు. అలాగే ప్రశ్నాపత్రంలో అభ్యర్థి తనంత తాను సమాధానం వ్రాసే అంశాలు కూడా కొన్ని చేర్చాలి.

రంజీట్రోఫీలో తమిళనాడుపై ఆంధ్రజట్టు అపూర్వ విజయం

హెచ్.రామప్రసాద్‌చే 46 పరుగులకు 6 వికెట్లు

సేలం, జనవరి 6— ఇక్కడ జరుగుతున్న దక్షిణ మండలం రంజీ ట్రోఫీలో నేడు ఆఖరి రోజున లంచ్ సమయానికి కొద్ది ముందుగా తమిళనాడుపై ఆంధ్ర జట్టు ఒక్క పరుగు తేడాతో అపూర్వమైన విజయాన్ని సాధించింది.

స్కోరు వివరాలు: ఆంధ్ర 218. 77. తమిళనాడు 141. 153

ఆంధ్ర జట్టులోని హెచ్. రామప్రసాద్ 46 పరుగులకు ఆరు వికెట్లు తీసుకొని ఆంధ్ర విజయానికి కారకులయ్యారు.

రంజీట్రోఫీలో తమిళనాడుపై మొట్టమొదటి విజయాన్ని సాధించి ఆంధ్ర జట్టు నేడు తన చరిత్రను సృష్టించింది.

రెండు వికెట్ల నష్టానికి 80 పరుగులు చేసి, విజయం సాధించడానికి 155 పరుగులు చేయవలసివున్న తమిళనాడు జట్టు- ఈ సీజన్‌లో ఆంధ్ర జట్టుకు రెండవ పర్యాయం విజయం లభించేలా మిగిలిన ఎనిమిది వికెట్లను కేవలం 73 పరుగులకే నష్టపోయింది. ఆంధ్ర జట్టు ఇంతకుముందు కేరళ జట్టును ఓడించి వుంది.

జయాపజయాలు క్షణక్షణం మారుతూ సాగిన ఈ పోటీలో తమిళనాడు కెప్టెన్ శ్రీ ఎస్. వెంకటరాఘవన్ టాస్ గెలుచుకొని, ఆంధ్ర జట్టును బ్యాటింగ్ చేయవలసిందిగా కోరాడు. అయితే, అతని అంచనా తప్పయింది. ఆంధ్ర జట్టు అద్భుతంగా ఆడి మొదటి ఇన్నింగ్స్‌లో 218 పరుగులు చేసింది తమిళనాడు మొదటి ఇన్నింగ్స్‌లో 141 పరుగులకే చేసినా, రెండవ ఇన్నింగ్స్‌లో ఆంధ్ర స్కోరును 77పరుగులకే పరిమితం చేసింది.

అయితే విజయం సాధించడానికి కేవలం 75 పరుగులే చేయవలసి వున్న తమిళనాడు జట్టు 158 పరుగులకే ఆలౌట్ అవడంతో ఆంధ్ర జట్టు ఒక పరుగు తేడాతో రంజీ ట్రోఫీ గెలుచుకునేందుకు వీలుపడింది

ఆంధ్రజట్టులోని హెచ్. రామప్రసాద్ 46 పరుగులు ఇచ్చి, ఆరు వికెట్లు తీసుకొని తన జట్టు చారిత్రాత్మక విజయానికి కారణభూతుడయ్యాడు.

బౌలింగ్ వివరాలు: వర్మ. 17-1-46-2 హెచ్. రామప్రసాద్: 18-5-46-6 మెహర్‌బాబా: 9-2-17-0. చంద్రశేఖరావు: 8-3-17-0, రవికుమార్: 2-1-2-0.

ఎ. జె పద్మేందర్ సింగ్. కళ్యాణసుందరం రన్ ఔట్ అయ్యారు.

తూర్పుమండలంపై వెస్ట్ ఇండీస్ విజయం

కటక్, జనవరి 6— ఇక్కడ జరుగుతున్న క్రికెట్ పోటీలో వెస్ట్ ఇండీస్ జట్టు తూర్పుమండలం జట్టుపై ఇన్నింగ్స్, 76 పరుగుల తేడాతో సులభంగా విజయం సాధించారు.

ఇన్నింగ్స్ ఓటమి తప్పించుకొనడానికి తొమ్మిది వికెట్ల చేతిలో వుండగా 141 పరుగులు చేయవలసి వున్న తూర్పుమండలం జట్టు 127 పరుగులు మాత్రమే చేయగలిగే స్థితిలో వెస్ట్ ఇండీస్ బౌలర్ హోల్డర్ ప్రతిభావంతంగా ఆడాడు.

తుది స్కోరు వివరాలు: తూర్పుమండలం: 145. 1.. వెస్ట్ ఇండీస్: ఏడు వికెట్లకు 348 (ఏడు వికెట్లకు డిక్లేర్).

264 పరుగులకు కర్ణాటక డిక్లేర్

బెంగళూరు, జనవరి 6— నేషనల్ ఛాంపియన్స్ కర్ణాటక, తోటల్ ఛాంపియన్స్ హైదరాబాద్ లు నేడు దక్షిణ మండలం రంజీట్రోఫీ నాన్‌బెట్ రౌండ్‌లో కీలకమైనవి.

విరుపురిమధ్య జరుగుతున్న పోటీ డ్రా అయ్యే అవకాశాలు వుండడంతో కర్ణాటక జట్టు నేడు లంచ్ సమయానికి కొద్ది నిమిషాలు ముందుగా మూడు వికెట్ల నష్టానికి 264 పరుగులుచేసి మొదటి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది అంతకుముందు హైదరాబాద్ మొదటి ఇన్నింగ్సులో 256 పరుగులు చేసివుంది.

నేటి ఉదయం సేలంలో ఆంధ్ర చేతిలో తమిళనాడు ఓటమి పొందితేగాని ఇక్కడ జరుగుతున్న ఆటకు ప్రయోజనం లేకుండా పోయింది. ఈ గెలవులో 11 పాయింట్లు సాధించుకొని ఆంధ్ర, తమిళనాడు జట్టుతో సమానం అయింది. హైదరాబాద్ 24 పాయింట్లు, కర్ణాటక 20 పాయింట్లు పొంది వున్నాయి.

సిడ్నీ టెస్టులో ఆస్ట్రేలియా ఆధిక్యత

సిడ్నీ, జనవరి 6— ఇక్కడ జరుగుతున్న క్రికెట్ టెస్టులో ఆస్ట్రేలియా నేడు ఆటముగిసే సమయానికి ఒక వికెట్ నష్టానికి 123 పరుగులు చేసి రెండవ ఇన్నింగ్సులో ఇంగ్లండ్‌పై 28 పరుగుల ఆధిక్యత సంపాదించింది

మొదటి ఇన్నింగ్స్: ఆస్ట్రేలియా 405, ఇంగ్లండ్: 295.

రెండు లారీలతో స్మగ్లర్ల పరారీ

తమిళనాడు, కర్ణాటక సరిహద్దులో సంఘటన

బెంగళూరు, జనవరి 6— కర్ణాటక నుంచి తమిళనాడుకు ఆహార ధాన్యాలను అక్రమంగా రవాణాచేస్తున్న మూడు లారీలను సబ్ ఇన్‌స్పెక్టర్ ఒకరు ఇక్కడికి 40 కిలోమీటర్ల దూరంలో హోసూరుదగ్గర వద్ద వెంటాడి పట్టుకున్నారు.

అనుమతి నిర్నూల్ ఇచ్చినా ఆపకుండా వెళ్ళిపోతున్న ఆ లారీలను నారయ్య అనే సబ్ ఇన్‌స్పెక్టర్ తన మోటారు సైకిలుపై వెంటాడి, రివాల్వర్‌తో ఒక లారీ టైరును బద్దలుకొట్టి ఆపివేశారు.

అయితే సబ్ ఇన్‌స్పెక్టర్ పమీపంలోని పోలీసుస్టేషన్‌కు పోలీసు బలగం కోసం పోలీసు సూపరింటెండెంటుకు ఫోను చేయడానికి వెళ్ళగా స్మగ్లర్లు మిగిలిన రెండు లారీలను తీసుకొని పరారయ్యారు.

ఈ లోగా కర్ణాటకకు చెందిన సీనియర్ పోలీసు అధికారులు తమిళనాడు పోలీసులకు ఈ విషయం తెలియచేసి, స్మగ్లర్లను నియోగించిన 50 మంది ఆంధ్రప్రదేశ్‌కి వెళ్ళి వెంటనే అక్కడినుంచి వెళ్ళిపోవలసిందిగా సబ్ ఇన్‌స్పెక్టర్‌ను. అతని వెంట వున్న ఒక పోలీసు కానిస్టేబుల్‌ను బెదిరించారని తెలియచేశారు.

తమిళనాడు డి ఎస్ పి. శ్రీ క్రిష్టఫర్ వెంటనే అక్కడికి వెళ్ళి, తమిళనాడు చెక్ పోస్ట్ పోలీసులపై దుర్యగైకొనడం జరుగుతుందని కర్ణాటక పోలీసులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ముగ్గురిని అరెస్టు చేసినట్లు కర్ణాటక పోలీసు సూపరింటెండెంటు తెలిపారు

తమిళనాడులో తిరిగి అధికారానికై కాంగ్రెసు నాయకుల కుట్ర

శ్రీ కరుణానిధి ఆరోపణ

మద్రాసు, జనవరి 6— కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం తిరిగి రాష్ట్ర రాజకీయాలలో ప్రవేశించి ముఖ్యమంత్రిగా రావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి విన్న ఇక్కడ ఆరోపించారు.

రాష్ట్రంలో తిరిగి కాంగ్రెసును అధికారంలోకి తీసుకు రావాలనే కుట్రను కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బరువా, కేంద్ర మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ శ్రీ సి సుబ్రహ్మణ్యం ఇటీవల చేసిన ప్రసంగాలు బహిర్గతం చేస్తున్నాయని శ్రీ కరుణానిధి అన్నారు.

శ్రీ కామరాజ్ హుడావుడిగా పర్యటనలు తీసుకుని మళ్ళీ కాంగ్రెసు పార్టీగా తెలిసి కూడా రెండు కాంగ్రెసుల విలీనం గురించి ఈ నాయకులు అయినను తొందర పెడుతున్నారని శ్రీ కరుణానిధి చెప్పారు.

రెండు కాంగ్రెసుల విలీనానికి శ్రీ సుబ్రహ్మణ్యం ఒక గుర్తుగా పేర్కొని ఆయన్ను శ్రీ కరుణానిధి, రాజకీయంగా శ్రీ కామరాజ్‌ను ఒంటరివాడని చేయడానికే ఈ పన్నుగడ జరుగుతున్నదని అన్నారు.

"శ్రీ కామరాజ్ కింద మంత్రిగా పనిచేయండి అని శ్రీ సుబ్రహ్మణ్యం అలా మాట్లాడడం చాలా విస్మయపడవలసిన విషయం. లోకసభ ఎన్నికలలో శ్రీ సుబ్రహ్మణ్యంకు మద్దతు ఇచ్చి డి ఎం. కె తప్పు చేసింది. ఈ విషయంలో చేసిన పొరపాటుకు ఇప్పుడు కడుపు చెల్లించుకుంటున్నాము" అని శ్రీ కరుణానిధి అన్నారు

విశాఖరేవు కంటె మద్రాసు రేవుకు అధిక ఆదరణ

ఆంధ్రప్రదేశ్ పరిస్థితి

విశాఖపట్నం, జనవరి 6— ఆంధ్రప్రదేశ్‌లో దిగుమతి కార్యకలాపాలకు, విశాఖపట్నం రేవుకన్నా, మద్రాసు రేవు వాడకం అధికంగా వున్నట్టు అధికార లెక్కలు తెలుపుతున్నాయి.

1972లో రైలుద్వారా మద్రాసు రేవు నుంచి చేరవేసిన ప్రధానమైన వస్తువులు 104003 టన్నులు కాగా, విశాఖ రేవునుంచి 88262 టన్నులుగా వున్నది.

ఆంధ్ర జిల్లాలనుంచి ఎగుమతి నిమిత్తం విశాఖరేవుకు 183000 టన్నులు చేరగా ఒరిస్సానుంచి 309000 టన్నుల వరకు రవాణా కావడం గమనార్హం.

ఆసక్తికరమైన విషయమేమిటంటే విశాఖపట్నం జిల్లానుంచి 6627 టన్నులు వివిధ వస్తువులు ఎగుమతి నిమిత్తం మద్రాసుకు చేరవేయడం. విశాఖ జిల్లాలో వివిధ యోగాలకి 13400 టన్నుల వరకు మద్రాసు రేవుద్వారా దిగుమతి చేసుకోవడం, దిగుమతి చేసుకున్న 13400 టన్నుల వస్తువులలో పదివేల టన్నులు చక్కెర, ఇనుము వున్నాయి.

ప్రత్యక్ష చర్యకు మోటారు కార్మికుల నిర్ణయం

విశాఖపట్నం జిల్లా, పట్టణ మోటారు కార్మికులు, ఇంతకుముందు చేసుకున్న ఒప్పందాన్ని జనవరి 26 వ తేదీలోగా అమలు జరపని ఎడలో ప్రత్యక్ష చర్యకై కొనాలని నిర్ణయించారు.

బి ఎస్. టి. యు. సి. నాయకుడు, ఆంధ్ర మోటారు కార్మికుల సంఘం గౌరవాధ్యక్షులు శ్రీ వి. ఎం. నాయుడు ఒక ప్రకటన చేస్తూ, మోటారు యజమానులు మోటారు వాహనాల చట్టాన్ని అనుసరించి చేసుకున్న ఒప్పందాన్ని ఉల్లంఘించారని, అందులోని ఏ ఒక్క నిబంధనను అమలు జరపలేదని ఆరోపించారు.

'అ.ర.సం.' సభలు వాయిదా

మద్రాసు, జనవరి 6 — "అ.ర.సం." ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్కెట్టి సుబ్బారావు నేడొక ప్రకటనచేస్తూ విజయనగరంలో ఈ నెల 9, 10, 11 వ తేదీలలో జరుగవలసిన పన్నెండవ మహాసభలను అనేకమంది రచయితల కోరికపై వాయిదా వేయడం జరిగిందని తెలియజేశారు.

తమిళనాడులో తిరిగి అధికారానికై కాంగ్రెసు నాయకుల కుట్ర

శ్రీ కరుణానిధి ఆరోపణ

మద్రాసు, జనవరి 6— కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం తిరిగి రాష్ట్ర రాజకీయాలలో ప్రవేశించి ముఖ్యమంత్రిగా రావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి విన్న ఇక్కడ ఆరోపించారు.

రాష్ట్రంలో తిరిగి కాంగ్రెసును అధికారంలోకి తీసుకు రావాలనే కుట్రను కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బరువా, కేంద్ర మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ శ్రీ సి సుబ్రహ్మణ్యం ఇటీవల చేసిన ప్రసంగాలు బహిర్గతం చేస్తున్నాయని శ్రీ కరుణానిధి అన్నారు.

శ్రీ కామరాజ్ హుడావుడిగా పర్యటనలు తీసుకుని మళ్ళీ కాంగ్రెసు పార్టీగా తెలిసి కూడా రెండు కాంగ్రెసుల విలీనం గురించి ఈ నాయకులు అయినను తొందర పెడుతున్నారని శ్రీ కరుణానిధి చెప్పారు.

రెండు కాంగ్రెసుల విలీనానికి శ్రీ సుబ్రహ్మణ్యం ఒక గుర్తుగా పేర్కొని ఆయన్ను శ్రీ కరుణానిధి, రాజకీయంగా శ్రీ కామరాజ్‌ను ఒంటరివాడని చేయడానికే ఈ పన్నుగడ జరుగుతున్నదని అన్నారు.

"శ్రీ కామరాజ్ కింద మంత్రిగా పనిచేయండి అని శ్రీ సుబ్రహ్మణ్యం అలా మాట్లాడడం చాలా విస్మయపడవలసిన విషయం. లోకసభ ఎన్నికలలో శ్రీ సుబ్రహ్మణ్యంకు మద్దతు ఇచ్చి డి ఎం. కె తప్పు చేసింది. ఈ విషయంలో చేసిన పొరపాటుకు ఇప్పుడు కడుపు చెల్లించుకుంటున్నాము" అని శ్రీ కరుణానిధి అన్నారు

జపాన్ యువతీ యువకుల బృందం హైదరాబాద్‌కు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 6— భారత-జపాన్ స్నేహవేదిక ఆధ్వర్యాన, 15 మంది జపాన్ యువతీ యువకులు భారత సాంస్కృతిక అధ్యయనంచేస్తూ గత వారం నగరానికి వచ్చారు.

రెండు వారాల క్రితం టోక్యోనుంచి బయలుదేరి, ఇండియాకు వచ్చి, దక్షిణ భారతదేశంలో పర్యటించి, ఉత్తరదేశగా పోతూ, నగరంలో బసచేసి దర్శనీయ స్థలాలు చూశారు.

ఆ బృందంలోని వారందరూ 25 సంవత్సరాల లోపువారే. ఎనిమిది మంది యువతులు, ఎనుగురు యువకులు. వారిలో ఇంజనీరింగ్, వైద్యం అభ్యసిస్తున్నవారు సంగీత కళాకారులు, దేశీ వృత్తిలో వున్నవారు వున్నారు.

వారి గౌరవార్థం సంగీత నాటక అకాడమీవారు శ్రీ కె సుదర్శన్ పేరణి నృత్యం, కుమారి విజయదుర్గ భామాకలాపం, కుమారి ఉషాభారతి భరతనాట్య ప్రదర్శనలు ఏర్పాటుచేశారు.

కార్యదర్శి శ్రీ కృష్ణరాజు బృందానికి కావలసిన ఏర్పాట్లు చేశారు.

పాకిస్థాన్‌ల భూకంప బాధితులకు ఎదేల రూపాయలు విరాళ మివ్వనున్నట్టు బంగ్లాదేశ్ ప్రకటించినట్టు ఢాకా వార్త.

శ్రీవాణి

బుధవారం, జనవరి 8

విజయవాడ

ఉ॥ 7-15 లయవిన్యాసం 7-30 వార్తా వ్యాఖ్య. మ॥ 11-45 చిత్ర తరంగిణి. 1-30 మహిళా సమాజం 2-10 కల్పలత. సా॥ 6.30 ఇల్లమ్మండజోషికా కథ తత్త్వ ప్రవచనం, డి. ఆంజనేయులు. 7.00 రస మాధురి. 7-15 దాన్వా- తీసుకోవలసిన మెలకువలు. 8-00 డాక్టరు జి. సుబ్బారావు ఆంగ్ల ప్రవచనం. పాకు సచ్చిన కావ్యం, కవితా పుష్పం: ప్రవచనం: కె. సుమన్ బాబు. 8-25 ఈ మానవుపాట. 8-30 యువవాణి. 9-15 దర్శ. 9-30 రామవరపు మ్బ్రారావు: వీణ. కె వెంకటరాజు మృదంగం.

హైదరాబాద్—ఎ

ఉ॥ 8-20 ఎస్. పార్థసారథి అయ్యంగార్, గోటు వాద్యం. మ॥ 12-05 ఎమ్. బాలముకీకృష్ణ. 1-10 చిత్రసీమ. సా॥ 7-15 పిటి పేజు నెనిగ- 1-వ పాఠం, నిర్వహణ: జి వి. రమణమూర్తి. 8-30 మీరు కోరిన పాటలు. 9-15 'మీర్జా గాలిబ్' సంగీత రూపకం మంచి గేయాలు.

హైదరాబాద్—బి

ఉ॥ 7-05 లలిత సంగీతం: ఎం సంతానగోపాల్, 8-10 టి. హెచ్. సత్యప్రకాష్ నికార్. 8-35 చిత్రసీమ మ॥ 2-00 శంకరరావ్. బీజాపూర్‌కర్॥ వేణువు సా॥ 5-30 సి హెచ్. కారక. 5 45 ఫిల్మ్ గానే 7-20 చిత్రసీమ.

మద్రాసు—ఎ

ఉ॥ 6-35 నామగిరిపేష్టాళ్ళమ్మన్- నాద స్వరం. 7-05 చిత్రగానం. 8-00 సుందరేశన్. పి. గోపాలస్వామినాయుడు: వయొలిన్. పాల్ఘాట్ కె మణిఅయ్యర్: మృదంగం. మ॥ 12-05 వరూధ్ ఎన్ అనంతరామ అయ్యర్: వయొలిన్. 2-30 కార్తెక్కుడి ఎస్. సుబ్రహ్మణ్యం: వీణ. 5-00 కె. ఆర్. లక్ష్మీపతి: వేణువు.

ఒంగోలు పంచాయతీ సమితి

టెండరు ప్రకటన

ఆర్.సి. నెం. 1194/D/74 తేదీ: 4-1-1975

ఒంగోలు పంచాయతీ సమితికి ఉషా కంపెనీ కట్టమిషన్లు సరఫరా చేయుటకు సీలువేసిన టెండరు కోరబడినవి టెండర్లు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు, ఒంగోలు గారిచే 12-1-75 సాయంత్రం 4-00 గంటల వరకు స్వీకరింపబడును. టెండర్లను అదే రోజు సాయంత్రం 5-00 గం॥ లకు సమితి ఆఫీసులో బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు గారిచే గాని వారిచే అనుమతిపొందిన మరియొకరిచేగాని హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరవబడును. టెండరు డిపాజిట్ రు. 500/- పంచాయతీ సమితి జనరల్‌ఫండ్స్‌కు జమకట్టిన చలానా టెండరుతో జతపరచవలయును. ఇతర వివరములు పంచాయతీ సమితి ఆఫీసు పనిచేయు కాలములో బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరుగారి నుండి పొందవచ్చును

పనుల సరఫరా చేయుట సంఖ్య మరియు మొక్క వివరము	కావలసిన సంఖ్య సుమారు	సరఫరా చేయవలసినకాలము
1. డొమెస్టిక్ మోడల్ ఫుట్ మౌంటింగ్ మిషన్	25	18-1-75

(సం) ఎం. రామచంద్రరావు,
బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు, ఒంగోలు.

కైకలూరు గ్రామ పంచాయతీ

టెండరు నోటీసు

Roc. నెం. 25/75 AI Dt 2-1-75

కృష్ణా జిల్లా కైకలూరు గ్రామ పంచాయతీ ఏరియాలోని ఈ క్రింది పనులు చేయుటకు దీనిపట్టు కంట్రాక్టర్ల వద్ద నుండి తి. 20-1-1975 తేదీ సోమవారము సాయంత్రము 4-00 గంటల వరకు దగువ సంతకము చేసినవారిచేగాని, వారివల్ల అర్హతగల పొందినవారిచేగాని సీలువేసిన టెండర్లు స్వీకరింపబడి, అదేరోజు సాయంత్రము 4-30 గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. ప్రతి పనికి విడిగా టెండరు మొత్తమునకు 5% డిపాజిట్టుకట్టి రశీదు జతపర్చవలెను. టెండరు ఫారము ఆఫీసు పనిచేయు కాలములో పొందవచ్చును. టెండరు నరతులు, ఎస్టిమేటు వివరములు, తదితర వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును—

షెడ్యూలు

1	12 క్వారీ రన్నులు రోడ్ల ఎస్టిమేట్ల మొత్తం	రు.	48,000/-
2.	2 మెటల్ రోడ్ల మొత్తం	రు.	8500/-
3.	2 రోడ్లకు పక్కాసైడు డ్రయినులు కట్టుట మొత్తం	రు.	8000/-
4.	కైకలూరు చానల్‌పై బ్రిడ్జి రిపేరు చేయుట	రు.	4900/-
5.	R. C. C. స్పన్ పైపులు సప్లయి చేయుట 0-9", 1-0", 1-6" సైజు కలవి మొత్తం 92 నెం.	డిపాజిట్టు	100/-
6.	లార్వాసైడు ఆయిల్ 50 టిన్లు	డిపాజిట్టు	25/-
7.	40 వాట్సు - స్కూల్ బల్బులు - (బెంగాల్) 300 నెం.	డిపాజిట్టు	60/-

(సం) బి. జగన్నాథం,
సర్పంచ్ మరియు ఎగ్జిక్యూటివు ఆఫీసరు-ఇన్‌చార్జి,
కైకలూరు గ్రామ పంచాయతీ.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము : పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంట్, ప్రాజెక్టు వింగ్

ఆఫీసు ఆఫ్ ది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి.డబ్ల్యు.డి. యన్. యస్. కెనాల్స్ డివిజన్, నందిగామ.

షార్టు టైము చిట్ టెండరు నోటీసు నెం. 15/74-75

దిగువ తెలియపర్చబడిన పనులు చేయుటకుగాను విడివిడిగా సీలు వేసిన టెండర్లు అర్హతగల పి. డబ్ల్యు. డి. కంట్రాక్టర్లు మరియు ప్రసిద్ధి చెందిన సంస్థల నుండి 22-1-75 తేదీ సా॥ గం. 4.00 ల వరకు తీసుకోబడి తిరిగి అదే రోజు సా॥ గం 4.30లకు అవ్వటికి హాజరు కాగోరు కంట్రాక్టర్ల సమక్షములో తెరువబడును

క్రమ నెంబరు	పని యొక్క పేరు	పని యొక్క సుమారు విలువ	టెండరు ఫారము ధర 1½% సొమ్ము	సెక్యూరిటీ డిపాజిట్ 5% సొమ్ము	కంట్రాక్టు కాలము	కంట్రాక్టు తరహా
1)	కి. మీ. 8.717 నుంచి 12.138 వరకు కంచెల మేజరు యొక్క ఎక్స్‌కావేషన్	రు. 40,000	రు. 600/-	రు. 20/-	3 మాసములు	L. S.
2)	—డిటో— డిటో — కి. మీ. 13.148 నుంచి 15.562 వరకు మరియు 2 డ్రాపులు నిర్మించుట	36 000	540/-	20/-	3 మాసములు	L. S
3)	—డిటో— డిటో — కి. మీ. 15.562 నుంచి 18-222 వరకు	30 000	450/-	20/-	3 మాసములు	L. S
4)	—డిటో— డిటో — కి. మీ. 18-222 నుంచి 22-295 వరకు	35,000	525/-	20/-	3 మాసములు	L. S.
5)	కి. మీ. 19.111 నుంచి 23-788 వరకు ఏటూరు మేజర్ యొక్క ఎక్స్‌కావేషన్	44 000	660/-	20/-	3 మాసములు	L. S.
6)	ఏటూరు మేజరుయొక్క వేలాది మైనరు యొక్క కి. మీ. 1.308, 1.475, 1.609, 1.877, 2.246 వద్ద 5 Nos. డ్రాపులు నిర్మించుట మరియు కి. మీ. 2.213 వద్ద ఎస్. ఎల్. బ్రిడ్జి నిర్మించుట.	40 000	600/-	20/-	3 మాసములు	L. S.
7)	ఏటూరు మేజరుయొక్క వేలాది మైనరు యొక్క కి. మీ. 4.856, 4.828, 5.029, 5.196, 6.906 వద్ద 5 Nos. డ్రాపులు నిర్మించుట మరియు కి. మీ. 4.541 వద్ద ఎస్. ఎల్. బ్రిడ్జి నిర్మించుట	36 000	540/-	20/-	3 మాసములు	L. S
8)	ఏటూరు మేజరుయొక్క వేలాది మైనరు యొక్క కి. మీ. 6.035 నుంచి 6.236 వరకు	46,000	690/-	20/-	3 మాసములు	L. S.
9)	— డిటో — డిటో — కి. మీ. 6.236 నుంచి 6.906 వరకు	39,000	585/-	20/-	3 మాసములు	L. S.
10)	—డిటో— డిటో — కి. మీ. 6.906 నుంచి 10.49 వరకు మరియు 8 Nos. డ్రాపులు నిర్మించుట	40 000	600/-	20/-	3 మాసములు	L. S
11)	ఏటూరు మేజరుయొక్క తుర్లపాడు మైనరు యొక్క ఎక్స్‌కావేషన్ కి. మీ. 0.00 నుంచి 1.609	40,000	600/-	20/-	3 మాసములు	L. S.

టెండరు షెడ్యూళ్ళ కొరకు దరఖాస్తులు 1-1-75 తేదీవరకు తీసుకోబడును. ఆ తేదీ తర్వాత చేరు దరఖాస్తులు సాధారణంగా పరిశీలింపబడవు.

టెండరు షెడ్యూళ్ళు 17-1-75 నుంచి 18-1-75 వరకు పంపిణీ చేయబడును. పైన పేర్కొనబడిన టెండరు షెడ్యూళ్ళ ఖరీదు (వాపసు ఇవ్వబడదు) పే&అకౌంట్స్ ఆఫీసర్, జగ్గయ్యపేట వారిపేర స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, జగ్గయ్యపేటలో చెల్లింపు అయ్యేలా బ్యాంక్ డ్రాఫ్టుద్వారా చెల్లించాలి బ్యాంకు డ్రాఫ్టు దరఖాస్తులకు జతపరచాలి. ప్రత్యేకముగా కోరబడే టెండరు షెడ్యూళ్ళు పోస్టుద్వారా పంపబడవు. పోస్టుద్వారా పొందిగోరువారు రు. 5/- లు అదనంగా చెల్లించాలి. అట్లు పంపేటపుడు పోయినను, ఆలస్యంగా చేరినను దిగువ సంతకముదారు ఎట్టి బాధ్యత వహించరు.

ఏ కారణము చూపకుండానే ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను తిరస్కరించు అధికారము ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, యన్. యస్. కెనాల్స్ డివిజన్, నందిగామ వారు రిజర్వుచేసుకొని యున్నారు.

(సి. అచ్యుతరామయ్య.)
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి.
యన్. యస్. పి. డివిజన్, నందిగామ.

DB/HDI/T&2C/18M Dt. 2-1-75

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము: ప్రజాపనులశాఖ-రహదారులు-భవనములు

సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయము, ప్రజాపనులశాఖ (రహదారులు-భవనములు) ఏలూరు సర్కిలు-ఏలూరు.

చిట్ టెండరు నోటీసు

నెంబరు. 12/74-75 తి. 26-12-74

ఈ దిగువ తెలియపర్చబడిన పనులకొరకు సీలువేసిన టెండర్లు, ఎల్. ఎస్. కాంట్రాక్టు పద్ధతిలో దిగువ సదుపాయాలు కలిగి కాంట్రాక్టర్లు. ప్రజాపనులశాఖ (రహదారులు-భవనములు)లో నమోదు అయిన కంట్రాక్టర్లనుండి, సూపరింటెండింగు ఇంజనీరు, ప్రజాపనుల శాఖ (రహదారులు-భవనములు) ఏలూరు సర్కిలు-ఏలూరు వారిచే, వారి కార్యాలయమునందు తి. 14-1-75 తేదీ (భారత కాలమాన ప్రకారము) మధ్యాహ్నం గం. 3-30 నిమిషమువరకు తీసుకొని, అదేరోజు మధ్యాహ్నం గం. 3.40 నిలకు తెరువబడును.

ఇతర శాఖలలో నమోదు అయిన కంట్రాక్టర్లు, టెండరు షెడ్యూలు కొరకు పెట్టుకొనే దరఖాస్తులో, వారియొక్క నమోదు పత్రమును జతపర్చి దాఖలు చేయవలయును.

ప్రతిపని దరావతు సొమ్ము Earnest money Deposit లేని టెండర్లు తిరస్కరించబడును.

క్రమ నెం.	పని యొక్క పేరు	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు	టెండరు పెడ్యూలు ధరము	ప్రతిపని దరావత్తు సొమ్ము: తలానా లేక డి. డి. రూపంలో 1½%	ప్రతిపని దరావత్తు సొమ్ము: బ్యాంకు గ్యారంటీ రూపంలో 1%	పని పూర్తి చేయు కాలము	కంట్రాక్టు యొక్క తరగతి
1	2			3	4	5	6
1	గుంటూరు - అమరావతి రోడ్డు కి. మీ. 13.66 నుండి మంగళగిరి వరకు తాడికొండ మరియు రాయపూడి మీదుగా అభివృద్ధి చేయుట			రు.	రు.	రు.	
	సబ్‌వర్కు:- తాడికొండ - రాయపూడి రోడ్డు కి. మీ. 0.00 నుండి 8.00 వరకు అభివృద్ధి చేయుట	గుంటూరు	63/-	1800/-	1200/-	12 నెలలు	I నుండి III వరకు
2.	—డిటో— సబ్‌వర్క

పిల్లల చదువులకు అధిక ప్రాధాన్యం: హరిజనులకు శ్రీ ఎల్. బుల్లయ్యసలహా

విశాఖపట్నం, జనవరి 6— హరిజనులు అహారం కొంత మానుకొని అయినా, తమ పిల్లల విద్యకు అధిక ప్రాధాన్యం యివ్వాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం మాజీ ఉపాధ్యక్షుడు శ్రీ ఎల్. బుల్లయ్య నిన్న ఇక్కడ సూచించారు.

షెడ్యూల్డ్ కులాల ప్రజలు ఏర్పాటు చేసిన వీడ్కోలు సభలో శ్రీ బుల్లయ్య ప్రసంగిస్తూ, హరిజనులు చైతన్యం కలిగి విద్యావంతులై నానాడు, తమ చుట్టూ ఏమి జరుగుతున్నదో గ్రహించినపుడు, ఇతరులపై ఆధారపడకుండానే సమస్యల పరిష్కారం వారికి అవగాహనమౌతుందని చెప్పారు.

అధ్యాపకుల నియామకం, విద్యార్థుల ప్రవేశం మున్నగు విషయాలలో కామన్ కులతత్వంతో వ్యవహరించామన్న ఆరోపణలను ఆయన ప్రస్తావించి, ప్రభుత్వ ఉత్తర్వులు, రాజ్యాంగం ప్రకారం వున్న రిజర్వేషన్ నిబంధనలను, ఇంతకు ముందు క్రమంగా అమలు జరగని వాటిని కామన్ అమలు జరపడం మాత్రమే చేశామని సమాధానమిచ్చారు.

వీడ్కోలు సభకు అధ్యక్షత వహించిన ప్రొఫెసరు కె వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ, షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు 14 శాతం సీట్లు రిజర్వేషన్ వుండగా, సైన్స్ కాలేజీలో కేవలం 5 మంది, ఆర్ట్స్ కాలేజీలో 11 మంది మాత్రం ఈ వర్గాల విద్యార్థులు వున్నారని అన్నారు. మొత్తం 400 మంది అధ్యాపక సిబ్బందిలోను, 20 మంది మాత్రమే షెడ్యూల్డ్ కులాల వారు వున్నారని ఆయన పేర్కొన్నారు.

శ్రీ సి పావనమూర్తి, శ్రీ నిరంజన్, ఆంధ్ర వైద్య కళాశాలకు చెందిన ప్రొఫెసర్ స్వామి మరి పలువురుప్రసంగించారు. విశ్వవిద్యాలయం నిర్వహణలో పక్షపాతం లేకుండా సమర్థంగా వ్యవహరించినందుకు, విశ్వవిద్యాలయాన్ని సామాన్య జనానికి అందుబాటులోకి తెచ్చినందుకు వారు శ్రీ బుల్లయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు.

హైదరాబాద్‌లో సంగీత, నృత్యోత్సవాలు

జనవరి 12 నుంచి 16 వ తేదీ వరకు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 6— జంట నగరాలలో వున్న రెండు ప్రభుత్వ సంగీత నాటక కళాశాలల ఆధ్వర్యాన ఈ నెల 12వ తేదీ నుంచి 16 వ తేదీ వరకు రవీంద్ర భారతిలో సంగీత, నృత్యోత్సవాలు జరుగుతాయి.

ఇదే సమయంలో ప్రతిరోజు కర్ణాటక, హిందూస్థానీ సంగీతాలపై కొన్ని చర్చలు జరుగుతాయి.

ఉత్సవాల సందర్భంగా శ్రీయుతులు ఆర్. శ్రీనివాస అయ్యంగార్, నూకల చిన సత్యనారాయణ, జి. డి. దండాలే, కుమారి శ్రీరంగం గోపాలరత్నం, గిరిజా దేవి వంటి ప్రముఖుల కర్ణాటక, హిందూస్థానీ గాత్ర కచ్చేరీలు, లాల్‌గుడి జి జయరామన్ (వాయులీనం) ఇమ్రాత్ ఉప్పేన్ ఖాన్ (సితార్) యామినీ కృష్ణమూర్తి నృత్యప్రదర్శనలు వుంటాయి

జవహర్ బాలభవన్‌లో "పప్పెట్ షో"

కలకత్తాకు చెందిన చిల్డ్రన్స్ లిటిల్ థియేటర్ బృందం వారు ఈ నెల ఏప్రిల్ తేదీ నుంచి 25వ తేదీ వరకు జవహర్ బాల భవన్‌లో 'పప్పెట్ షో' వేస్తారు.

అల్లా ఉద్దీన్ అద్భుతదీపం, రామాయణం, బూట్‌లేశ ప్రదర్శిస్తారు.

జవహర్ బాలభవన్ ఆధ్వర్యాన జరుగుతున్న ఈ ప్రదర్శనలో 35 మంది బాల కళాకారులు పాల్గొంటారు

పది నెలలుగా డాక్టరు లేని ఆసుపత్రి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

వేములవాడ, జనవరి 6— కరీంనగరం జిల్లా ఇల్లంతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కడచిన పది నెలలుగా డాక్టరులేక అత్యంతం ప్రజలు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

ఈ ఆసుపత్రికి పోస్టు చేసిన డాక్టరు దీర్ఘకాలిక సెలవులో వున్నారు.

సిరిసిల్ల పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ వి వెంకటరెడ్డి ఇందుకు తమ విరసనను వ్యక్తంచేశారు.

సహకార చక్కెర ఫ్యాక్టరీ కార్మికులకు కొత్త జీతాల స్కేళ్ల అమలు

ముఖ్యమంత్రికి శ్రీ భావనారి విజ్ఞప్తి

పాలకొల్లు, జనవరి 6— వాకాలపుడిలో జరిగిన సహకార చక్కెర ఫ్యాక్టరీల కార్మికుల సమావేశంలో కోఆపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీల కార్మికులకు పరిపాలించిన వేతనాల స్కేళ్ళకు సవరింపుచేస్తూ ఉత్తర్వులు జారీ చేయకపోతే సమ్మె నోటీసు ఇవ్వడానికి నిశ్చయించినట్లు పేర్కొంటూ పరిష్కారంలో ఈ అశాంతి తలెత్తకుండా చేయడానికి కోరిన ఉత్తర్వులను వెంటనే జారీచేయాలని కోరుతూ రాష్ట్ర చక్కెర పరిశ్రమ కార్మికుల సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎం. భావనారి రాష్ట్ర ముఖ్యమంత్రికి, కార్మిక మంత్రికి టెలిగ్రామ్‌లు పంపారు.

చల్లపల్లిలోని చల్లపల్లి సుగర్స్ సంస్థ అదిగర చక్కెర ఫ్యాక్టరీలు తమ కార్మికులకు సవరించిన వేతనాల స్కేళ్ళను వర్తింపచేసినట్లు ఆయన టెలిగ్రామ్‌లలో దృష్టికి తెచ్చారు. సహకార రంగంలోని చక్కెర ఫ్యాక్టరీల కార్మికులకు అస్కేళ్ళను వర్తింప చేయకపోవడానికి సహేతుకమైన కారణాలు కనపడడం లేదని, అది పారిశ్రామిక అశాంతి వరకే పరిస్థితి ఏర్పడడానికి తోడ్పడుతుందని శ్రీ భావనారి తెలియజేశారు

ఉత్తరప్రదేశ్ గవర్నర్ డాక్టర్ చెన్నారెడ్డికి గూడూరు పంచాయతీ సమితివారు సన్మానం చేసినప్పటి దృశ్యం. స్వాగత మిస్తున్న జిల్లా కలెక్టర్ శ్రీ ఎం. వి ఎస్. ప్రసాదరావును, రాష్ట్ర చేనేత పరిశ్రమల మంత్రి శ్రీ కె. వి. కేశవులును ఫొటోలో చూడవచ్చు

కంచిలో జూన్‌లో ప్రపంచ హిందూమత మహాసభ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్టణం, జనవరి 6— ప్రపంచ హిందూమత మహాసభ ఈ సంవత్సరం జూన్‌లో కంచిలో జరుగుతుందని కామకోటి పీఠాధిపతి శ్రీ జయేంద్ర సరస్వతి నిన్న ఇక్కడ విలేకరుల సమావేశంలో ప్రకటించారు.

ప్రజలలో స్వార్థం పెచ్చు పెరిగిన ఫలితంగా మానవాళి క్షేమానికి విఘాతం ఏర్పడుతున్నదని. అందువల్ల ఆధ్యాత్మిక చింతన కల్గించే లక్ష్యంతో ఈ మహాసభను నిర్వహించనున్నట్లు అయన తెలియచేశారు.

మానవాళికి అవసరమైన ఆధ్యాత్మిక చింతన లోపించినందువల్లనే సామాజిక విలువలు పతనమైనాయని. లంచగొండితనం, కర్తవ్య నిష్ఠారాహిత్యం, హింసాకాండ మున్నగువవి సమాజంలో పెచ్చు పెరిగిపోతున్నదని స్వాములవారు అన్నారు.

దేశ నాగరికతను నిర్మరించి పర నాగరికతకు దాసులై పోతున్నారని. ప్రస్తుత ప్రభుత్వం ప్రజల బలహీనతలను అసరా చేసుకోవడమే సమాజంలో విలువలు లుప్తమవడానికి కారణాలని జయేంద్ర సరస్వతి ఆరోపించారు.

సామాజిక అసమానతలను నిర్మూలించడానికి ప్రభుత్వం ప్రజల బలహీనతలను అడ్డా చేసుకొన్న ఫలితంగానే దేశం విలువలు పతనమై ఆర్థిక అసమానతలు దారితీసిందని. సంఘంలో అసమానతలు నిర్మూలించడానికి సాహసవంతులు, భవ్యులు అవసరమైనవారు. కర్తవ్యనిష్ఠగల వ్యక్తులు ముందుకు రావాలని అన్నారు.

జయేంద్ర సరస్వతిస్వామి మూడురోజుల క్రితం కాలినడకన పరివార సమేతంగా, శిష్యగణంతో ఇక్కడికి వచ్చారు.

మానవజాతి సంక్షేమంకోసం అయిదు రోజులపాటు జరిగే మహాప్రయాగాన్ని ప్రారంభించారు.

మార్చి వరకు అయన రాష్ట్రంలోని పెక్కు ప్రాంతాలలో పర్యటిస్తారు.

13 వ తేదీన తుని, రాజమండ్రిమీదుగా విజయవాడకు బయలుదేరారు.

కుల ప్రాతిపదిక సంస్థలకు ప్రభుత్వ సహాయంనిలుపుదల

మంత్రి శ్రీ ధాట్లం వెల్లడి

విశాఖపట్నం, జనవరి 6— కుల ప్రాతిపదికపై ఏర్పాటైన సంఘాలకు ప్రభుత్వం సహాయం అందేటట్లు చూడదని రాష్ట్ర ప్రభుత్వం కలిగిన ఉత్తర్వులు జారీ చేసినట్టు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ధాట్లంశ్రీరామమూర్తి ఇటీవల ఇక్కడ చెప్పారు

ఇటీవలి రోటరీ జిల్లా 315 వార్షిక మహాసభ (కమ్యూనిటీ సర్వీసెస్)లో ఆయన ప్రసంగిస్తూ ఈ విషయాన్ని తెలియచేశారు.

అయా ప్రాంతాలలోని సమస్యలను అర్థం చేసుకొని వాటి పరిష్కారానికి తగు సూచనలు చేయడానికి కొన్ని సాంఘిక, ఆర్థిక విషయాలపై సర్వే చేయాలనిరోటరీ సభ్యులకు సలహా ఇచ్చారు.

ప్రజలు నూటికి నూరు మందిని విద్యావంతులను చేయడానికి జరిగే కృషికి తోడ్పాటు ఎంచుకోవాలని అయిన స్వచ్ఛంద సేవా సంస్థలకు విజ్ఞప్తిచేశారు.

మహబూబ్‌నగర్‌లో పోలీసు విశ్రాంతి భవన శంకుస్థాపన

హైదరాబాదు జనవరి 6—రాష్ట్ర పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ అబ్దుస్ సలాం ఖాన్ మొన్న మహబూబ్‌నగర్ జిల్లాపోలీస్ అధికారులను సమావేశపరచి నేర పరిస్థితులపై చర్చలుజరిపి నేరస్తులపట్ల చోరీ వస్తువులు కొనుగోలు చేసేవారిపట్ల కఠినంగా వ్యవహరించాలని. నేరపరిశోధనలు చురుగుగా చేయాలని ఆదేశించారు.

మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు సూపరింటెండెంటు, డిప్యూటీ సూపరింటెండెంటు ఇన్‌స్పెక్టర్లు హాజరయ్యారు.

సమావేశం తరువాత జిల్లా కలెక్టర్ శ్రీ కాళీ పాండ్యన్ అధ్యక్షతన ఏర్పాటైన సభలో ఎస్.ఆర్. లైన్స్‌లో పోలీసుల విశ్రాంతి భవన నిర్మాణానికి శ్రీ సలాం ఖాన్ శంకుస్థాపన చేశారు.

పోలీసు కాన్‌స్టేబుల్స్‌కు బట్టలమిషన్లను శ్రీ సలాంఖాన్ అందజేశారు.

పోలీసు సంక్షేమనిధి నుంచి 15 వేల రూపాయలు పిండిమర ఏర్పాటుకు విరాళంగా ఇచ్చారు.

భద్రాచల రాముని ఏకాదశి ఆదాయం

విజయవాడ, జనవరి 6— ఈ సంవత్సరం వైకుంఠ ఏకాదశి ఉత్సవాల సందర్భంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానానికి రు 1,30,271-75లు ఆదాయం లభించినట్టు దేవస్థాన సంఘం అధ్యక్షుడు శ్రీ దండి శోభనాచలం తెలియచేశారు.

ఈ నగదుకాక 278 గ్రాముల అయిదు మిల్లిగ్రాముల బంగారాన్ని, 428 గ్రాముల ఎనిమిది వందల మిల్లిగ్రాముల వెండిని కూడా భక్తులు హుండీలో వేసినట్టు ఆయన నెడెక్కడ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నల్లజర్ల సమితి బడ్జెట్‌కు ఆమోదం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, జనవరి 6 — ఖరీఫ్ పంటలకాలంలో నల్లజర్ల సమితి మెట్ట ప్రాంతంలో. వర్షాలు సరిగా పడని కారణాన లెవీ ధాన్యం సేకరణకు నిర్దేశించిన లక్ష్యాలను సవరించాలని స్థానిక పంచాయతీ సమితి అధికారులను కోరుతూ గత నెల 31న జరిగిన సమావేశంలో ఒక తీర్మానం చేసింది. సమావేశానికి సమితి అధ్యక్షుడు శ్రీ కె. శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.

అదనపు పెట్టులు కూడా వసూలు చేయరాదని తీర్మానంలో విజ్ఞప్తి చేసింది.

సమితి కార్యాలయం అవరణలోని రెండు ఎకరాల స్థలాన్ని ఆర్. టి. సి బస్టాండు కోసం మంజూరు చేయాలని సమావేశం పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరును కోరుతూ ఒక తీర్మానం ఆమోదించింది. ఆ స్థలంలో రెండు లక్షల రూపాయల ఖర్చుతో బస్టాండు నిర్మించడానికి ఆర్. టి. సి. సంస్థ నిశ్చయించినట్టు దానిలో పేర్కొన్నది.

నందమూరులో ఒక డిస్పెన్సరీని ప్రారంభించాలని ప్రభుత్వానికి కృజ్ఞప్తి చేసింది.

సమావేశం 1974-75 సంవత్సరపు బడ్జెట్టును ఆమోదించింది.

విశాఖపట్నం ఆర్. డి. ఓ గా నియమితుడైన పూర్వ బి. డి ఒ. కె. రామారావు సమితికి చేసిన సేవలను ప్రస్తుతిస్తూ సమావేశ సభ్యులు ఒక తీర్మానం చేశారు

భీమవరంలో విద్యార్థుల సమ్మె విరమణ

భీమవరం, జనవరి 6— ఇటీవల స్థానిక డి. ఎన్ ఆర్. కళాశాలలోని సుమారు వెయ్యి మంది బి ఎస్.సి మొదటి, రెండవ తరగతులలోని వాతావరణం విషయంలో ప్రారంభించిన సమ్మెను విద్యాలయాధికారులు విద్యార్థుల కోర్కెలకు అంగీకరించినందున సమ్మెను విరమించినట్టు విద్యార్థి సంఘం కార్యదర్శి తెలియచేశారు.

శంకర మఠంలో మండలీక వెంకటశాస్త్రి చిత్రరువు ఆవిష్కరణ

విశాఖపట్నంలో శ్రీ జయేంద్రస్వామిచే

విశాఖపట్నం, జనవరి 6— కంచి కామకోటి పీఠాధిపతి ఈ నెల మూడవ తేదీన ఇక్కడి శంకర మఠంలో ఈ శతాబ్దానికి చెందిన ప్రముఖ పండితులలో ఒకరైన కీర్తిశేషులు మండలీక వెంకట శాస్త్రి చిలువెత్తు చిత్రరువును ఆవిష్కరించారు.

విశాఖపట్నం శంకర మఠంలో మండలీక వెంకటశాస్త్రి మెమోరియల్‌హాల్ పేరిట మనిశాలమైన ఒక హాల్‌ను ఇదివరకే నిర్మించారు. ఈ హాల్‌లో కంచి కామకోటి పీఠాధిపతి ఈనెల రెండవ తేదీనుంచి మరు రోజులపాటు హవాదికాలను నిర్వహిస్తున్నారు.

కంచి కామకోటి పీఠం భక్తుడు శ్రీ చావలి శాస్త్రి (మద్రాసు) మండలీక శాస్త్రిగారి అందమైన చిత్రరువును విరాళంగా యిచ్చారు.

శ్రీ జయేంద్ర సరస్వతి స్వాములవారు మండలీక వెంకట శాస్త్రిగారి వద్ద సుమారు మూడేళ్ళు శుశ్రూషచేసి తర్కం, వేదాంత శాస్త్రాలను అధ్యయనం చేశారు.

శ్రీ జయేంద్ర స్వాములవారు ఈనెల ఒకటవ తేదీన రాగా అయనను అనిత్‌పట్ల జంక్షన్ వద్ద పలువురు ప్రముఖులు ఘన స్వాగతం ఇచ్చి ఊరేగిస్తూ అయన విడిదిచేసే శంకర మఠానికి తీసుకొని వెళ్ళారు.

సమ్మె నోటీసుపై చర్చకు రేపు కార్మిక నాయకుని నిరాకరణ

విశాఖపట్నం, జనవరి 6— కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలోని రేపు కార్మికుల సమ్మెకు కార్యదర్శి శ్రీ ఎం. వి. భద్రం, కార్మికులు ఇచ్చిన సమ్మె నోటీసుగురించి చర్చలు జరపడానికి రావలసినదని కేంద్ర షిప్పింగ్ శాఖ మంత్రి పంపిన ఆహ్వానాన్ని తిరస్కరిస్తూ ఒక ప్రకటన చేశారు.

ప్రభుత్వానికి, కార్మికులకు మధ్య పలు ప్రధానమైన సంప్రతింపులు జరగాలన్న ఉద్దేశం ప్రభుత్వానికి వుంటే వేతనాల సవరణ, తాత్కాలిక సహాయం చెల్లింపు మొదలైన అంశాలపై దన ప్రతివాదనలను ముందుగా తెలియచేయడం అవసరం అని శ్రీ భద్రం అన్నారు.

సైగల్ సంస్మరణ దినోత్సవం

హైదరాబాద్, జనవరి 6— ప్రముఖ గాయకుడు సైగల్ సంస్మరణ దినోత్సవం జనవరి 18 వ తేదీన ఇక్కడి వై.ఎం.సి.ఎ. లో జరుగుతుంది.

రామచంద్రపురం బి. హెచ్. ఇ. ఎల్. పురోగతి

1973-74లో మూడు కోట్ల మేరకు లాభాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 6— కల్పకంలోని పాస్ట్ బ్రీడర్ టెస్ట్ రియాక్టరుకు కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ తయారు చేస్తున్న టర్బోసెట్ 1978 నాటికి పూర్తి కాగలదని సంస్థ చైర్మన్ శ్రీ ఎన్. వి. కృష్ణమూర్తి మొన్న ఇక్కడ విలేకరుల సమావేశంలో ప్రకటించారు.

టర్బోసెట్ డిజైన్ తయారీ పూర్తి అయిందని. హైదరాబాద్, భోపాల్ ప్లాంటులో ఇది తయారు కాగలదని అయన చెప్పారు. ఈలోగా దేశీయంతో ప్రయోగాత్మక దశకు కావలసిన పరికరాలను కల్పకం అణు విద్యుత్ కేంద్రానికి భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ సమకూరుస్తున్నది.

భారతదేశంలో థోరియం విస్తారంగా లభిస్తున్నది. ప్లుటోనియంకోసం విదేశాలపై ఆధారపడడానికిమారుగా, థోరియంతో ప్రయోగాలు జరుగుతున్నాయని శ్రీ కృష్ణమూర్తి తెలియచేశారు.

దేశంలోని విద్యుత్‌రంగం అవసరాలను తీర్చడంలో స్వావలంబన సాధించేందుకు గాను యూనిట్‌లో ట్రాన్స్‌ఫార్మర్లు తయారు చేసే కొత్త యూనిట్‌ను. హరిద్వార్‌లో సెంట్రల్ ఫౌండ్రీ, ఫోర్జ్‌ప్లాంట్‌ను బి హెచ్. ఇ. ఎల్. నెలకొల్పుతున్నది

1966-67 లో రెండుకోట్ల రూపాయల ఉత్పత్తులతో ప్రారంభించిన రామచంద్రపురం హెవీఎలక్ట్రికల్స్ యూనిట్ ఏడాదికి నూరుకోట్ల రూపాయల మేరకు ఉత్పత్తులు సాధ్యమయ్యేవిధంగా పెరగగలదని అశిస్తున్నారు.

1973-74 లో 45 కోట్ల మేరకు ఉత్పత్తులు జరుగగా. మూడుకోట్ల రూపాయలు లాభం వచ్చింది వచ్చే సంవత్సరం లాభం అయిదుకోట్ల రాగలదని అంచనా.

విద్యాస్థాయి పెంపుదల

హైద్రాబాద్ పబ్లిక్ పాఠశాలల సదస్సులో వివరణ

హైదరాబాద్, జనవరి 6— దేశంలో పాఠశాల విద్యాస్థాయిని పెంచాలని కోరుతూ మొన్న ఇక్కడ 35 వ భారతీయ పబ్లిక్ పాఠశాలల సదస్సు ప్రారంభం అయింది.

విద్యా విషయక పరిశోధన, శిక్షణ జాతీయమండలి డైరెక్టర్ ప్రొఫెసర్ రియాస్ అహ్మద్ ఈ సదస్సును ప్రారంభిస్తూ. ఇతర పాఠశాలలలో విద్యాస్థాయిని పెంచడానికి కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలను చేపట్టాలన్నారు అన్నారు.

సదస్సు చైర్మన్ శ్రీ ఎస్ ఎస్. కపూర్ మాట్లాడుతూ. దేశంలోని పబ్లిక్ పాఠశాలల లక్ష్యాలను తిరిగి నిర్వచించవలసిన అవసరం వున్నదని అన్నారు

50 పబ్లిక్ పాఠశాలల నుంచి ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

పల్లెలు - బస్తీలు

వేములవాడ

మండలాభివృద్ధి అధికారి శ్రీ ఎస్. సత్యనారాయణరావుకు వరంగల్లు రెవిన్యూ డివిజనల్ అధికారుగా ప్రమోషనుతో బదిలీ అయిన సందర్భంగా మొన్న ఆయనకు వీడ్కోలు సమావేశం జరిగినది. సమావేశానికి వేములవాడ పంచాయతీ సమితి ప్రెసిడెంటు శ్రీ సి హెచ్. భగవంతరావు అధ్యక్షతవహించారు.

సిరిసిల్ల

కరీంనగర్ జిల్లా సిరిసిల్ల తాలూకా వీరశైవ మహాసభ ఎన్నికలు ఇటీవల జరిగాయి. ఈ కిందివారు ఎన్నికయ్యారు. అధ్యక్షులు శ్రీ కె. శివయ్య, ఉపాధ్యక్షులు: శ్రీ పరమేశ్వరయ్య. కార్యదర్శి: శ్రీ జి. చంద్రమౌళి, సంయుక్త కార్యదర్శి శ్రీ శివలింగం, కోశాధికారి శ్రీ ఎం. వీరేశం.

భీమవరం

స్థానిక శ్రీ వీరవెంకట సత్యనారాయణ నాట్య మండలి సభ్యుడు శ్రీ నారిన రాజీ విశ్వేశ్వరరావు బాల ప్రతిభావంతంగా సుబ్బిపెట్టి పాత్ర ధరించి ఖ్యాతి గడించినందుకు ఇక్కడికు సుమారు పదిమైళ్ళ దూరాన కాళీపట్నం గ్రామస్థులు పైటింగ్ ఏకాదశి మహోత్సవాల సందర్భంగా సన్మానించి శ్రీ వెంకటేశ్వరస్వామి విగ్రహాన్ని బహూకరించారు. సభకు శ్రీ రామాలయ కమిటీ ప్రెసిడెంటు శ్రీ మాటలోయిన సుబ్బారావు అధ్యక్షత వహించి, సన్మానం చేశారు. శ్రీ వేమకాయల వెంకటరావు, శ్రీ కొప్పినేని రామస్వామి ప్రభృతులు శ్రీ కాశీ విశ్వేశ్వరరావు నటన కౌశల్యాన్ని ప్రశంసించారు.

కొయ్యలగూడెం

ఇటీవల పశ్చిమగోదావరిజిల్లా కొయ్యలగూడెంలో పోలవరం తాలూకా రైతు మహాసభకు శ్రీహోలా శివరామశాస్త్రి అధ్యక్షతన జరిగింది. శ్రీ వేమూలపల్లి జగ్గిసనందం సభను ప్రారంభించారు. శ్రీ వేమూలపల్లి సత్యం స్వాగతం పలికారు. కొప్పాడు, పోలవరం మెట్ట తాలూకాలను రద్దుచేయడంవలన వాటి ఉత్పత్తి పెరుగుతుందని తీర్మానించారు. శ్రీ పోసిన అప్పారావు వందన సమర్పణం చేశారు.

పోలవరం

ఇటీవల పశ్చిమగోదావరిజిల్లా పోలవరం తాలూకా రైతులతో మహాసభ శ్రీ అల్లూరి వెంకటనరసింహారావు అధ్యక్షతన జరిగినది. శ్రీ పి. వి. రంగారావ్యాలు జెండాను ఎగురవేశారు. శ్రీ వట్లూరి అచ్యుతరామయ్య స్వాగతం పలికారు. సభలో శ్రీయుతులు కొండూరి సూర్యనారాయణ, ప్రక్కి విశ్వనాథశర్మ, టి. అంజనేయులు, మండ పురుషోత్తం, అనిపెద్ది శేషయ్య, డాక్టరు కానిక వెంకటరత్నం మాట్లాడారు.

హైదరాబాద్, జనవరి 6— ఒకప్పుడు జాతీయస్థాయి ఫుట్‌బాల్ టీమ్ మాజీ కెప్టెన్, హైదరాబాద్ రాష్ట్రం టీమ్ మాజీ కెప్టెన్, రాష్ట్ర సెలక్షన్ కమిటీ మాజీ చైర్మన్ అయిన శ్రీ ఎస్.ఏ. ప్రూవర్ మొన్న ఇక్కడ మరణించారు అయన వయస్సు 55 సంవత్సరాలు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము-ప్రజాపనుల (రహదార్లు మరియు భవనముల) శాఖ

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, రహదారులు మరియు భవనములశాఖ, స్పెషల్ డివిజన్, విజయవాడ

టెండరు నోటీసు

నెంబరు 23/ 4-75 తేదీ 21-12-1974

ఈ క్రింద సుదహరించిన పనులకు సీలువేసి టెండర్లు, రిజిష్టరు కాంట్రాక్టర్లు నుండి (వారి వారి అర్హతగల పనులకు విస్తీర్ణత పొందుటకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, రోడ్లు మరియు భవనములశాఖ, పోస్టుబాక్సు నెం. 79, విజయవాడ-10 (ఫోన్.నం. 520010) వారి ఆఫీసులో 1-2-1975 సాయంత్రము గం. 2.30 ల వరకు కోరబడుచున్నవి. అదేరోజు సాయంత్రం గం. 3.00 లకు తెరవబడును.

పదవీవిరమణ పొందిన ఉద్యోగులైనట్టియు, ఉద్యోగమును డిస్మిస్ చేయబడినట్టి ఇంజనీర్లకు ఇచ్చు సౌకర్యములు ఈ డివిజన్‌లో నమోదు చేసుకున్నవారికి మాత్రమే వర్తించును.

వరుస సంఖ్య	పని పేరు		బయానా డిపాజిట్	టెండరు ఫారం వెల	టెండరు స్వీకరించు తేదీ	టెండరు తెరచు తేదీ	టెండరు చెల్లుబాటు అగు కాలము
1	2		3	4	5	6	7	8
1.	చిల్లకల్లు బ్లాకులోని పోలంపల్లి వద్ద కనిష్టావసరముల పథకము క్రింద ఉపకేంద్రము నిర్మించుట	L.S.	15-65	టు-పై 500-00	24-1-1975	28-1-1975 నుండి 31-1-1975 వరకు	3 నెలలు
2.	నందిగామ బ్లాకులోని నవాబుపేటవద్ద కనిష్టావసరముల పథకముక్రింద ఉపకేంద్రము నిర్మించుట	L.S.	15-65	500-00	24-1-1975	28-1-1975 నుండి 31-1-1975 వరకు	3 నెలలు
3.	తిరువూరు బ్లాకులోని పెనుగొలనువద్ద కనిష్టావసరముల పథకము క్రింద ఉపకేంద్రము నిర్మించుట	L.S.	15-65	500-00	24-1-1975	28-1-1975 నుండి 31-1-1975 వరకు	3 నెలలు
4.	ఇబ్రహీంపట్నం-కొండూరు రోడ్డులో కి.మీ. 11 00 నుండి కి.మీ. 12 00 వరకు బి. టి. పేరింగు కోట్. సీలు కోట్ వేసి ప్రత్యేక మరమ్మతులు చేయుట.	L.S.	10-45	1200-00	24-1-75	25-1-75 నుండి 31-1-75 వరకు	3 నెలలు
5.	ఇబ్రహీంపట్నం-కొండూరు రోడ్డులో కి.మి 12 00 నుండి కి.మీ. 13 00 వరకు బి. టి. పేరింగ్ కోట్. సీలు కోట్ వేసి ప్రత్యేక మరమ్మతులు చేయుట.	L.S.	10-45	1200-00	24-1-75	25-1-75 నుండి 31-1-75 వరకు	3 నెలలు
6.	ఇబ్రహీంపట్నం-కొండూరు రోడ్డులో కి. మి. 13 00 నుండి 14.40 వరకు బి. టి. పేరింగ్ కోట్. సీలు కోట్ వేసి ప్రత్యేక మరమ్మతులు చేయుట	L.S.	10-45	1250-00	24-1-75	25-1-75 నుండి 31-1-75 వరకు	3 నెలలు
7.	విజయవాడ - నూజివీడు రోడ్డులో కి.మీ. 6.00 నుండి కి.మీ 7.00 వరకు బి. టి. పేరింగ్ కోట్, సీలు కోట్ వేసి ప్రత్యేక మరమ్మతులు చేయుట.	L.S.	10-45	1250-00	24-1-1975	25-1-1975 నుండి 31-1-1975 వరకు	3 నెలలు
8.	విజయవాడ - నూజివీడు రోడ్డులో కి.మీ. 8.00 వరకు W.B.M. మరియు బి టి పేరింగ్ కోట్, సీలు కోట్ వేసి ప్రత్యేక మరమ్మతులు చేయుటకు.	L.S.	10-45	1250-00	24-1-1975	25-1-1975 నుండి 31-1-1975 వరకు	3 నెలలు
9.	విజయవాడ - నూజివీడు రోడ్డులో కి.మి. 8 00 నుండి కి.మి 9.00 వరకు W. B. M. బి టి. పేరింగు కోట్, సీలుకోట్ మరియు గ్రావెలు పరచ్చు వేసి ప్రత్యేక మరమ్మతులు చేయుట.	L.S.	10-45	1250-00	24-1-1975	25-1-1975 నుండి 31-1-1975 వరకు	3 నెలలు

పెండరు ఫారములు బరీదు "ఆన్ P W. D O. R." అక్కౌంటుకు చలానా జతపరచుమూ దరఖాస్తు పంపుకొనవలయును.

దరావతు సొమ్ము డిమాండు డ్రాఫ్టు ద్వారాగాని, సెక్యూరిటీలకు కట్టిన చలానాతోగాని, పెండరుతో గాని జతపర్చవలెను.

పెండరు ఫారములు పోస్టు ద్వారా పంపబడవు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రోడ్లు మరియు భవనముల శాఖ, విజయవాడ-10 వారికి ఏకారణము చూపకయే కొట్టివేయ అన్ని పెండర్లు తిరస్కరించుటకు అధికారమున్నది.

(సం.) యస్. యస్. హుడా.
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు.

6/advt/75/ 1-1-75

శ్రీ గుజరాత్ సేవింగ్ యూనిట్ (ప్రై) లిమిటెడ్

నిజంగా అసమానమైన పెట్టుబడి

అది ఒకేసారి రు. 1,00,000లు మీరు గెలుపొంద నివ్వగలదు లేదా బహుమతులు గెలుపొందటానికి 40,000 అవకాశాలు ఇస్తుంది.

మరియు- లేదా బ్యాంక్ ద్వారా సొమ్ము తిరిగి వస్తుంది.

అవి గ్యారంటీ చేయబడినవి; ఏ విధంగానో చూడండి! రు. 100/- (వంద)ల బొమ్మను అయిదు మాసములు ఏ బ్యాంక్ పేరినైనా, ఏ బ్యాంకులో నైనా డిమాండ్ డ్రాఫ్టు మక్కి తీసుకొని మాకు పంపండి. ఆ సొమ్ము పిక్సెడ్ డిపాజిట్ మీ పేరుతో 19 మాసములు వుంటుంది. కొన్ని రోజులలోనే మీ లక్కీ నెంబరు కార్డులోసహా మీ ఫిక్సెడ్ డిపాజిట్ రశీదు పొందగలరు. లేదా పూర్తి చెల్లింపు సత్యత్వంక్రింద ఒకేసారి పొందగలరు. లేదా పూర్తి చెల్లింపు సత్యత్వం క్రింద ఒకేసారి రు 500/- లు మీ ఎన్నికలోని ఏ బ్యాంకు యొక్క బ్రాంచిలోనైనా 79 మాసములకు మీ పేరనగాని లేక మైనర్ల పేరగాని డిపాజిట్ చయండి మీరు లక్ష రూపాయలు గెలుపొందుతారు. మా బ్రాంచి నుంచి ఏమీ గెలవకపోయినా రు. 100/- లు స్పెషల్ బోనసుగా పొందుతారు.

మీరు రు. 500/- (అయిదు వందలు) లేదా రు. 500/- లకు అనేక రెట్లు డిపాజిట్ చేయవచ్చును మధ్యలో తీసుకోవడానికి వీలులేదు. దానిపై వచ్చే వడ్డీ గుజరాత్ సేవింగ్ యూనిట్ ప్రై. లిమిటెడ్‌కు జమ చేయబడుతుంది మీరు బ్యాంకు వారిని అడగండి దానిపై వచ్చే వడ్డీకి మీరు క్లెయిమ్ చేయడానికి వీలులేదు ఇది గుజరాత్ సేవింగ్ యూనిట్ ప్రైవేట్ లిమిటెడ్ 518 కల్బాదేవి రోడ్, బొంబాయి-400002



ఆమెకు ఫోర్‌హెన్స్ వాడే అలవాటు కూడ నేర్పండి

నియమానుసారం పళ్లను ఇగుళ్లను రోజూ తోముకుంటే ఇగుళ్లబాధలను, దంతక్షయాన్ని అరికట్టుతుంది.

దంతవైద్యులు అంటున్నారు, ఇగుళ్లను గట్టిగాను ఆరోగ్యవంతంగాను వుంచుకొనుటకు ఉత్తమవిధానం వాటిని సక్రమంగా రోజూ తోముకొనుచుండుటయే మరియు దంతక్షయమును నిలుపుటకు దంతక్షయకారక ఆహార అణువులన్నిటినీ నిర్మూలించే నిమిత్తం ప్రతి రాత్రి, ఉదయమున, ప్రతి భోజనానంతరం పళ్లను సక్రమంగా తోముకొనుచుండవలెను.

మీ బిడ్డకు ఫోర్‌హెన్స్ వాడే అలవాటును, సక్రమంగా రోజూ ఫోర్‌హెన్స్‌తో పళ్లను తోముకొనుట నేర్పండి, ఫోర్‌హెన్స్ ఒక దంతవైద్యునిచే సూత్రీకరించబడిన టూత్ పేస్టు మరియు ఫోర్‌హెన్స్ డబుల్ ఏక్షన్ జూనియర్ టూత్ బ్రష్‌తో ఇగుళ్లను మెల్లగా తోముకోవుని నేర్పండి

ఫోర్‌హెన్స్‌తో దంతసంరక్షణ ఎంత లేత ప్రాయంలో నేర్పితే అంత ఉత్తమం

ఉచితం! "మీ దంతములు, ఇగుళ్ల గురించి తీసుకోవలసిన శ్రద్ధ" అనే వివరణాత్మకమైన రంగుల చిన్న పుస్తకము *మీ ప్రతికోసం 25 పైసల తపాలా బిళ్లలను (తపాలా అచ్చులైతే మేనర్స్ వెంబర్ అడ్వయిజరీ బ్యూరో, పోస్టు బ్యాగ్ నం. 10031, బొంబాయి 18, ఈ కూపన్‌తో పాటు పంపండి.

పేరు _____ వయస్సు ___ AJ2

చిరునామా _____

ఇంగ్లీషు, హిందీ, మరాఠీ, గుజరాతీ, ఉర్దు, పంజాబి, బెంగాలీ, అస్సామీస్, తమిళం, తెలుగు, మలయాళం మరియు కన్నడం వీటిలో మీకు కావలసిన భాష క్రింద గీత గీయండి.

133F-203 TL

ఫోర్‌హెన్స్
దంతవైద్యునిచే సృష్టింపబడిన టూత్‌పేస్టు

'చోర్ మచాయే షోర్' తర్వాత 80 చిత్రాలలో బుక్ అయిన ..... రవీంద్రజైన్ మ్యూజిక్ అందించిన సెన్సేషనల్ నవ్వుల చిత్రం!

పతిపై దాంత్

రచన: B.R. ఇషారా
డి. లక్ష్మి నిర్మాత

పిల్లలున్నవారు-లేనివారు! పెళ్లయినవారు-పెళ్లికానివారు! నవ్వేవాళ్లు, నవ్వించేవాళ్ళు! అందర్ని నవ్వులసముద్రంలో ముంచెత్తే చిత్రం! 1975 లో ఉత్తమ హాస్యచిత్రం!

జరదర్ 10 విడుదల

సత్యమేవ జయతే ప్రొడక్షన్స్ వారి
మేధావుడు నటించి, సత్యకర్మం వహించిన

కువారబాబు

సరసన
వసుంధర రవీజీ
బేబీ వసుంధర కంగ్రాట్స్

ఏలూరు-ఆనకట్టగర్ (ఎ.సి)లో 8వ తేదీ ఉదయం 10 గంటల నుండి 12 గంటవరకు అడ్వాన్సు బుకింగ్ కలదు.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10
Editor : Narla Venkateswara Rao

విపణివీథి

బంగారం, పండి ధరలు

బొంబాయి, జనవరి 6 —	
బంగారం స్టాండర్డ్	500.00
పండి (.996)	1080.00
" (.916)	1065.00
మద్రాసు, జనవరి 6 —	
పండి కిలో	1100.00

" పడిగ్రాములు	11.10
బంగారం సావరిన్	—
" ప్రయివేటు	—
" సావరిన్	—

బియ్యం

విజయవాడ, జనవరి 6 —	
నంబర్లు (పాతవి)	317.00
అక్కడ్కి "	210.00
" (కొత్తవి)	175.00

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ వారు

ఇప్పుడు ప్రత్యేక టరమ్ డిపాజిట్లు తీసుకుంటున్నారు. మరియు 17.10% వడ్డీని చెల్లిస్తారు.

రు. 1,000/- యొక్క రెట్టింపుల రూపంలో కనీసపు మొత్తం రు. 5,000/- గా 61 నెలల నుండి 121 నెలల మధ్య కాలం గడువుగా డిపాజిట్లు తీసుకుంటారు.

బ్యాంకు యొక్క వడ్డీ రు. 3,000 పై టాక్సు మినహాయింపు-హెచ్చు ఆదాయంగల తరగతుల వారికి ప్రత్యేకముగా సరి కూరుతుంది.

వివరములను మా ఏ బ్రాంచీలలోనైనా పొందగలరు.

పి. ఎస్. వైద్య,
మేనేజింగ్ డైరెక్టర్.

ఆరు వేర్వేరు రకాలలో లభిస్తాయి.



లిజ్జత్ అప్పడాలు

ఆన్ని చోట్లటా దొరుకును

శ్రీ మహిళా గృహ ఉద్యోగ్ లిజ్జత్ పాపడ్, బొంబాయి,
33-16 'రాజలక్ష్మి', ప్రభాత్ రోడ్, పూనా-411 004
బ్రాంచీలు: బొంబాయి, వడాల, ములుండ్, కాందివిలి, బాద్‌రాజ్ & కాంధావాడి, వలోడ్ (గుజరాత్), రామనియా (కన్)

Parkerson|Tel|Lp|743

క్రొత్త నటీనటులకు సదవకాశము

అంతా క్రొత్త నటీనటులతో అవుట్‌డోర్‌లో పూర్తిచిత్రం చిత్రం చిత్రీకరణ పరిసర ప్రాంతాలలోనే చిత్రీకరించడానికి సర్వసిద్ధంగా వున్న

ధాన్యలక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ వారి తొలి తెలుగు సాంఘిక చిత్రం **వీడని ప్రేమ**

దర్శకత్వం: వి. కె. మదూర్, నిర్మాత: వి. ఎస్. దారి

పై చిత్రంలో నటించగోరు ఔత్సాహికుల ఫొటోలు యిచ్చినట్లు యిచ్చినట్లు తి 20-1-75 తేదీలోపు తమకు అర్హతలు రాయదగినవి రెండు రకాలు పోటోలు తో క్రింది అడ్రసుకు ఎంపికోవచ్చును.

భాగ్యలక్ష్మి ఎంటర్‌ప్రైజెస్, ఎస్. పి. ఆర్. రోడ్డు, ఒంగోలు.

గ్రాండ్ పాప్యులారిటీ పోటీ

ఎంట్రీ ఫీజు లేదు — మీరు బహుమతి గెలుపొందగలరు

సహాయమునకు 78 మొత్తంగల నమూనా

16	19	22	21
23	20	17	18
15	26	15	12
14	13	24	27

మొదటి బహుమతి : ఒక రాజమహల్ మోటార్ సైకిల్ లేక టెలివిజన్ సెట్. 2 వ బహుమతి : ఒక టేప్ రికార్డర్ లేక ఆటోమాటిక్ కెమెరా. 3 వ బహుమతి : (100) జపాన్ మోడల్ 3 బ్యాండ్ ఆల్‌వరల్డు ట్రాన్సిస్టర్స్ ధర: రు.270/-లో సగందర. ప్రతి కుటుంబమునకు జీవిత కాలపు బహుమతి. ప్రమోటర్ల తీర్మానము శాశ్వతమైనది.

13 (పదమూడు) నుంచి 28 (ఇరవై ఎనిమిది) వరకు గల అంకెలను నిలువుగా, అడ్డంగా, అయిమూలలా ఎటుకూడినా మొత్తం 82 (ఎంబై రెండు) వచ్చునట్లు ఒక అంకెను ఒకేసారి ఉపయోగించి పాదాకారంలోని పై ఖాళీగడులను పూరించాలి. గెలుపొందినవారు బహుమతికి సంబంధించిన పోస్టేజీ, ప్యాకింగ్, రైల్వే ఫీజు చెల్లించాలి. ఎంట్రీలు హిందీ లేక ఇంగ్లీషులో పంపాలి. పరిశీలించి కొరకు 45 పైసల స్టాంపులు పంపాలి.

ఆఖరి క్లోజింగ్ తేదీ : 24-1-75 ఫలితం తేదీ : 27-1-75

Director: Oriental Enterprises(A.J) GandhiNagar, Delhi-11003

నిర్యాణము

శ్రీ చిరుమామిళ్ల శ్రీరాములు గారు ది 1-1-1975 బుధవారం రాత్రి 9-50 గంటలకు దుఃఖసాగరమున ముంచి స్వర్గస్థులైనారు.
అంత్యక్రియ ది. 11-1-75 శనివారం కొప్పూరు దావూదీ నగర్‌లో వారి స్వగృహమందు జరుగును.

కుటుంబీకులు:
చిరుమామిళ్ల భానుప్రసాద్,
" వినాయక పరప్రసాద్,
" వెంకట రాజమౌళీశ్వర ప్రసాద్,
" గిరిజాశంకర ప్రసాద్,

జననం : 27-4-1898
మరణం : 1-1-1975

కుమార్తెలు: వై. స్వరూపరాణి, జె. స్వరాజ్యలక్ష్మి
ఎ. ఇందుమతి. టి. అఖిలాండేశ్వరిరాణి

తల నొప్పా?

బలీయమైన మరియు విశ్వసనీయమైన

అనాసిన్

సత్వర నివారణ కల్గిస్తుంది

"నాకు తలనొప్పి వచ్చినప్పుడు అనాసిన్ నాకు ఎంతో సహాయపడుతుంది. ఎల్లప్పుడూ అనాసిన్ దగ్గర ఉంచుకుంటాను". అని అంటున్నారు శ్రీమతి కె. జి. గణపతి.

బలీయమైనది : అనాసిన్‌లో ప్రపంచమంతటా ఎక్కువ మంది డాక్టర్లు సిఫారసు చేసే రకాల నివారక పదార్థాలు రకాలు ఉన్నాయి. అనాసిన్ నొప్పి నుండి సత్వర నివారణ కల్గిస్తుంది.

విశ్వసనీయమైనది : శ్రీమతి కె. జి. గణపతి లాంటి లక్షలాది ప్రజలు అనాసిన్‌నే నమ్ముకున్నారు. అది డాక్టరు ఇచ్చే మందుల మిశ్రమం వలె ఎంతో విశ్వసనీయమైనది.

తలనొప్పులు మరియు ఫ్లూ వల్ల కలుగు నొప్పులకు, తలనొప్పి, పడుం నొప్పి కండరాల నొప్పులకు మరియు వంటి నొప్పికి బాగా పని చేస్తుంది.

బలీయమైన మరియు విశ్వసనీయమైన
అనాసిన్
భారతదేశపు ఎక్కువ జనప్రియమైన నొప్పినివారిణి

Regd. User of TM: Geoffrey Manners & Co. Ltd.

నా పేరు ధర్మారావు - హాది మొదటనుంచీ జమీందారీ కుటుంబము - నేను నా పేరుకు తగ్గట్టు దాన ధర్మాలుచేసి దాదాపు అస్తంతా పోగొట్టి కరిగిపోతున్న సమయానికి హుబ్బాయి ఆనంద రావు, యిలావుంటే అనలు పేదు తినడానికి వుండదని ఉన్న పొలంలో పట్టుం తీసుకువచ్చి, తన పట్టణ క్షేత్రాన్ బాగా అర్థించి పూర్వ ప్రతిష్ఠను నిలబెట్టాడు. నా కిదు మనవరాళ్ళు. అందరో అరుణ అంటే నాకు హాలిమి ఎక్కువ. అమె చిన్నతనం నుండి నా దగ్గరే చేరుక. నల్లగా వున్నాడని ఎవరన్నా అంటే అమె వివరీకంగా దాడిడి, నా సానుభూతి కోరుకొనేది. నేనుకన్న తల్లిదండ్రుల ప్రేమానురాగాలతో ఆడుకుని పాచి కూడాడేను. తన మనస్సిష్టంగా వాడితో పెళ్లయ్యాక అరుణ తీవ్రకం విచిత్రగతుల్లో నడుస్తుంది. అమె పరికగమనంలో నేనెంతవరకు బాధ్యుడనో చిత్రం చూసి మీరే నిర్ణయించండి.

నెట్టు
ధర్మారావు

మహిళలు తండోప తండాలుగావచ్చి చూస్తున్న చిత్రం!

అన్నపూర్ణా సినీ ఎంటర్‌ప్రైజెస్ వారి
ఊర్వశి
కథ: కె. దేవయ్య
దర్శకత్వం: బి. రామవరావు
సంగీతం: చక్రవర్తి

నిర్మాత: అన్నపూర్ణా ఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్స్
వైజాం: ప్రాచ్యచిత్ర (S.N.R.P.) వారి రాయలసీమ: జయలక్ష్మి

ఈ రోజు రాత్రి 9-30 గంటలకు వివిధ భారతిలో 'ఊర్వశి' చిత్రంపై 'శ్రీమతి శారద' గారి ప్రత్యేక కార్యక్రమంవినండి

జనవరి 11 విడుదల!

శ్రీలక్ష్మి ప్రొడక్షన్స్

దేవుడు చేసిన పెళ్లి

ఉదయం గం॥ 10-55 నిం॥ల ఆటతో ప్రారంభం

కథ-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం తాతినేని రామారావు నిర్మాత: ఎ. పూర్ణచంద్రరావు

ఈస్ట్‌మన్ కలర్

లక్ష్మీ ఫిలింస్